# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం


సంపుటి: 01 | సంచిక: 299 | హైదరాబాద్ | మంగళవారం | 15-04-2025 | పేజీలు: 08



రిపోర్టర్లు కావలెను

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459

## అంబేడ్కర్‌కు ఘనంగా నివాళి

పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన రేవంత్ రెడ్డి

2

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

వర్గీకరణ అమలు చేస్తూ ఉత్తర్వులు

ఎన్నో ఏళ్ల పోరాటానికి చట్టబద్ధత వచ్చింది

మంత్రులతో కలిసి ఉత్తర్వులు ఇచ్చిన సీఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్14 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుందని ప్రభుత్వం పేర్కొంది.. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం, మొత్తం 56 ఎస్సీ కులాలను మూడు విభాగాలుగా వర్గీకరించింది. మూడు గ్రూపులుగా విభజన, రిజర్వేషన్ల కేటాయింపు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రూప్ఏ లో అత్యంత వెనుకబడిన కులాలకు 1 శాతం రిజర్వేషన్, గ్రూప్బి లో మధ్యస్థ లబ్ధిదారులకు 9 శాతం రిజర్వేషన్, గ్రూప్ సిలో మెరుగైన స్థితిలో ఉన్న కులాలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఈ విధంగా మొత్తం 15 శాతం రిజర్వేషన్లను వర్గీకరించిన రూపంలోనే

మిగతా 2వ పేజీలో..

## దొరలకు, భూస్వాములకు అనుకూలంగా ధరణి

అందుకే దానిని బంగాళాఖాతంలో..

ఇచ్చిన హామీ మేరకు భూభారతి పోర్టల్ తెచ్చాం

అన్ని రాష్ట్రాల్లో చట్టాలను అధ్యయనం చేసి రూపొందించాం

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

2



## పర్యావరణ విధ్వంసంలో కాంగ్రెస్ బిజీ

మేం రక్షణకు పాటు పడుతుంటే.. వారు ధ్వంసం చేస్తున్నారు

హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు

అంబేడ్కర్‌ను కాంగ్రెస్ అడుగడుగునా అవమానించింది

వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్

హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోడీ

**చండీఘడ్,ఏప్రిల్14 (ప్రజాక్షేత్రం):**

అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేడ్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేడ్కర్

మిగతా 2వ పేజీలో..



ప్రజావాణి సమస్యలు సత్వర పరిష్కారం

3



## పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేద్కర్

ఆయన ఆలోచనా విధానాలే దేశానికి శ్రీరామరక్ష

అంబేడ్కర్ చూపిన మార్గంలోనే తెలంగాణ సాకారం

దళితులకు అభయహస్తం ఎప్పుడిస్తారో చెప్పాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

**హైదరాబాద్,ఏప్రిల్14 (ప్రజాక్షేత్రం):**

కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడిరచారు. ఆయన వల్లనే తెలంగాణ కల సాకారమయ్యిందని అన్నారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టారన్నారు. దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. అబద్ధపు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ.12 లక్షల కాదుకదా.. 12 రూపాయలు కూడా ఇవ్వరని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ అంబేద్కర్

మిగతా 2వ పేజీలో..

## గచ్చిబౌలి భూముల్లో చెట్లను నరకలేదు



- జంతువులను కూడా చంపలేదు
- తెలంగాణపై ఎందుకిలా మాట్లాడారో ప్రధాని చెప్పాలి
- మోడీ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి, శ్రీధర్ బాబు తదితరులు

**హైదరాబాద్,ఏప్రిల్14 (ప్రజాక్షేత్రం):**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తిప్ఇపకొట్టింది. ప్రధాని మోడీ వ్యాఖ్యలకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఘాటుగా స్పందించారు. తెలంగాణ గురించి ప్రధాని మోడీ ఎందుకు అలా మాట్లాడారో మాకు తెలియదు. కానీ కంచ గచ్చిబౌలి భూముల్లో మేం చెట్లను నరకలేదు.. జంతువులను చంపలేదని స్పష్టం చేశారు. అడవులను పెంచి ప్రకృతిని కాపాడటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీం కోర్టులో ఉందని.. వాస్తవాలను కోర్టుకు తెలియజేస్తామని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిలో అటవీ భూమి లేదని.. ఆ భూముల్లో వివిధ సంస్థలు ఉన్నాయన్నారు. మంత్రి శ్రీధర్ బాబు కూడా ప్రధాని మోడీ వ్యాఖ్యలపై స్పందించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని.. కోర్టు పరిధిలో

మిగతా 2వ పేజీలో..



నేడు సిఎం రేవంత్ అధ్యక్షతన సిఎల్‌పి భేటీ

3



ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ

2



## చంపినోడే సంతాప సభ పెట్టినట్లుంది

హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

2

## కంచెగచ్చిబౌలి భూముల వివాదం

- సుప్రీంలో ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్14 (ప్రజాక్షేత్రం):**



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలి భూములు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతున్న వేళ ఈ భూములపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సోమవారం అఫిడవిట్ దాఖలు చేసింది. ప్రధాని మోడీ కూడా తాజాగా విమర్శలుచేశారు.ఈ భూములపై ఏప్రిల్ 16వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వ భూములేనని ఆ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. ఈ భూముల్లోనే సెంట్రల్ యూనివర్శిటీ, మరికొన్ని ఇనిస్టిట్యూట్‌లు, బస్ స్టాండులు తదితర సౌకర్యాలు ఎన్నో వచ్చాయని సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం సోదాహరణగా వివరించింది. సుమారు 20 ఏళ్లకుపైగా 400 ఎకరాల స్థలం న్యాయ వివాదంలో ఉన్నందున అక్కడ చెట్లు మొలిచి.. అటవీ ప్రాంతంగా మారిందని ఈ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం వివాదాస్పదం కావడంతో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమార్ గత రెండు రోజులుగా ఢల్లీలోనే ఉండి. సీనియర్ న్యాయవాదలతో చర్చించి.. ఈ అఫిడవిట్‌ను సిద్దం చేశారు. సోమవారం దీనిని సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. మరోవైపు హైదరాబాద్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 2వ పేజీలో..



## మద్యం కుంభకోణంలో సిట్ దర్యాప్తు ముమ్మరం

- రాజ్‌కసిరెడ్డి ఇళ్లు, కార్యాలయాలలో తనిఖీలు

**హైదరాబాద్,ఏప్రిల్14 (ప్రజాక్షేత్రం):**

వైకాపా హయాంలో ఎపిలో జరిగిన మద్యం కుంభకోణంపై సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. మద్యం కుంభకోణంలో నాటి ప్రభుత్వ పెద్దల తరఫున అన్నీ తానై వ్యవహరించారనే అభియోగాలు ఎదుర్కొంటున్న కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి (రాజ్ కసిరెడ్డి) కి చెందిన ఇళ్లు, కార్యాలయాల్లో సిట్ బృందం సోదాలు

మిగతా 2వ పేజీలో..

# దేశం కోసం పోరాడిన వారిని విస్మరించిన కాంగ్రెస్

- శంకర్ నారాయ ను పట్టించుకోని ఆనాటి ప్రభుత్వం
- విమర్శలు గుప్పించిన ప్రధాని మోడీ
- సినిమా గురించి స్పందించిన అజయ్ దేవగణ్

**చండీఘడ్,ఏప్రిల్14 (ప్రజాక్షేత్రం):** దేశం కోసం పోరాడిన ఎందరినో కాంగ్రెస్ పట్టించుకోలేదని ప్రధాని నరేంద్రమోదీ విమర్శించారు. కేరళకు చెందిన న్యాయవాది, స్వాతంత్య సమరయోధుడు చెట్టూర్ శంకరన్ నాయర్‌ను ఉద్దేశించి ఆయన స్పందించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ ధైర్యవంతుడైన జాతీయవాది అయిన శంకరన్ నాయర్‌ను పక్కనపెట్టింది. హరియాణా, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌లోని ప్రతి బిడ్డ శంకరన్ నాయర్ గురించి తెలుసుకోవాలని మోదీ అన్నారు. హస్తం పార్టీ వారసత్వ రాజకీయాల్లోనే నిమగ్నమైపోయిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ కొందరు గొప్ప వ్యక్తులను నిర్లక్ష్యం చేసిందని వారిలో శంకర్ నాయర్ కూడా ఒకరని భాజపా నాయకుడు రాజీవ్ చంద్రశేఖర్ పోస్ట్ పెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజా స్పందన వచ్చింది. 1919 జలియన్ వాలాబాగ్ ఊచకోత తర్వాత వైస్రాయ్ కార్యనిర్వాహక మండలికి నాయర్ రాజీనామా చేశారు. ఇదే అంశంపై ఇదివరకు సినీ నటుడు అక్షయ్ కుమార్ స్పందించారు. రాజకీయ నాయకులు 'కేసరి 2' ని ఉద్దేశించి చేసే కామెంట్స్ గురించి తాను మాట్లాడాలనుకోవడం లేదన్నారు. నేను చరిత్రకారుడిని కాదు. నటుడిని మాత్రమే. ఈ సినిమాపై ఎవరెవరో చెప్పే మాటలు వినాలనుకోవడం లేదు. మేము గొప్ప సినిమాను ప్రజలకు అందించాలనుకుంటున్నాం. అలాగే ఈ చిత్రాన్ని పుస్తకం ఆధారంగా తెరకెక్కించాం. జలియన్ వాలాబాగ్‌పై ఎన్నో కథలు విన్నాం. అన్ని విషయాల గురించి తెలుసుకున్న తర్వాతే దీన్ని రూపొందించాం. మా తాతయ్య ఈ ఊచకోతకు ప్రత్యక్ష సాక్షి. ఆయన చిన్నప్పటినుంచి దీని గురించి నాకు ఎన్నో కథలు చెప్పారు. అందుకే ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకమైనది. అందుకే ఈ సినిమాలో భాగం కావాలనుకున్నాను అని తెలిపారు. అక్షయ్ ఈ సినిమాలో శంకరన్ నాయర్ పాత్రలో నటించారు. జలియన్ వాలాబాగ్ ఊచకోత తర్వాత బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన న్యాయవాదిగా కనిపించనున్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ

- మంత్రులు ఉత్తమ్, దామోదర వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్14 (ప్రజాక్షేత్రం):** అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల చేసినట్లు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ అన్నారు. ఏప్రిల్ 14 నుంచి ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ఈ సందర్భంగా చెప్పారు. ఎస్సీ వర్గీకరణ జీవోను విడుదల చేసిన మంత్రివర్గం.. తొలికాపీని సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం తొలి నుంచి ప్రయత్నం వేగవంతం చేశామని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అన్నారు. వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టిస్తుందని చెప్పారు. 15 శాతం రిజర్వేషన్లలో అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు చేస్తామని.. ఇవాళ్టి నుంచి భారీ స్థాయిలో నోటిఫికేషన్లు ఇవ్వనున్నామని చెప్పారు. వర్గీకరణ గురించి గతంలో ఎవరూ పట్టించుకోలేద.. తమ ప్రభుత్వం వచ్చాకే వర్గీకరణ పూర్తైందని అన్నారు. సోషల్ జస్టిస్ కు కాంగ్రెస్ కట్టుబడి ఉన్నదనే దానికి నిదర్శనం అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో కేబినెట్ కమిటీవేసి ముందుకు వెళ్లినట్లు మంత్రి దామోదర తెలిపారు. ఏకసభ్య కమిషన్ నియమించి నిష్పాక్షింగా రిపోర్టు ఇచ్చినట్లు చెప్పారు. 90 రోజుల్లో షమీమ్ అక్తర్ కమిటీ రిపోర్టు ఇచ్చిందని అన్నారు. వర్గీకరణ అంశంలో కొన్ని వేల విజ్ఞప్తులు వచ్చాయని.. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లు ఈ సందర్భంగా మంత్రి దామోదర తెలిపారు.

# చంపినోడే సంతాప సభ పెట్టినట్లుంది

- హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్,ఏప్రిల్14 (ప్రజాక్షేత్రం):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పండుగలా నిర్వహించాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించడం హాస్యాస్పదమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. ''కాంగ్రెస్ తీరు ఎట్లుందంటే చంపినోడే సంతాప పెట్టినట్లుగా ఉంది''అని పేర్కొన్నారు. అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానించిందే కాంగ్రెస్. ఆయనపై కుట్ర చేసి రెండుసార్లు ఓడించిందే కాంగ్రెస్. ఆయనకు భారతరత్న ఇవ్వకుండా అవమానించడమే కాకుండా ఆయనను ఓడించిన వ్యక్తికి పద్మభూషణ్ ప్రదానం చేసిందే కాంగ్రెస్. అట్లాంటి పార్టీ ఇయాళ అంబేద్కర్ జయంతిని పండుగలా నిర్వహించాలనడం సిగ్గుచేటు. తక్షణమే బడుగు, బలహీనవర్గాల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలి''అని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా 120 దేశాల్లో ఉత్సవాలను నిర్వహిస్తున్నాం. అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేయడమంటే ఆయన జీవిత చరిత్రను గుర్తు చేయడం, ఆయన బాటలో నడవడమే. అణగారిన వర్గాల ఆత్మగౌరవ పతాక అంబేద్కర్. ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం. ఒక్కపూట తింటూ ఉన్నత చదువు కోసం తన పదేళ్ల జీవితాన్ని బరోడా మహారాజ్ వద్ద ఫణంగా పెట్టి చదువు గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేసిన మహోన్నతుడు అంబేద్కర్. అంబేద్కర్ భిక్షవల్లే ప్రధాని కాగలిగానని మోదీ అన్నారంటే వారి గొప్పతనం ఏమిటో అర్థం చేసుకోవచ్చు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పార్టీ రాష్ట్ర కార్యాలయానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ జీ, పార్టీ ముఖ్య నేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

# సన్నబియ్యంతో ఊరంతా పండగ

- ఇల్లాలు లక్ష్మిని అభినందిస్తూ ట్వీట్

**హైదరాబాద్,ఏప్రిల్14 (ప్రజాక్షేత్రం):** ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంతో సంతోషంలో ఓ ఇల్లాలు తన చుట్టుపక్కల వారికి బంతి భోజనం పెట్టి ఆనందాన్ని ప్రకటించింది. ఇది కాస్తా సిఎం రేవంత్ దృష్టిలో పడడంతో ఆయన ఆ ఇల్లాలును అబినందించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోంది కాంగ్రెస్ సర్కార్. రేషన్‌కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కూడా కాంగ్రెస్ హామీ అమల్లోకి వచ్చింది. ఇటీవల భద్రాచలంలో సిఎం ఒ పేద ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనం రుచి చూశారు. తాజాగా సిద్ధిపేట జిల్లాకు చెందిన ఓ మహిళకు కూడా రేషన్‌కార్డు ద్వారా సన్న బియ్యం వచ్చింది. దీంతో ఎంతో ఆనందం వ్యక్తం చేసిన ఆ మహిళ.. తన ఆనందాన్ని నలుగురితో పంచుకోవాలని అనుకుంది. అనుకున్నదే తడవుగా తన చుట్టుపక్కల వారికి బంతిభోజనం పెట్టింది. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు చేరింది. దీంతో లక్ష్మిని సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ తెలియజేశారు. 'సిద్ధిపేట జిల్లా అక్బర్ పేట గ్రామానికి చెందిన కూతురి లక్ష్మికి నా ప్రత్యేక అభినందనలు. తనకు వచ్చిన 24 కిలోల సన్న బియ్యంతో ఆమె ఊరందరికి సహపంక్తి భోజనం పెట్టి, ఈ పథకం పేదల జీవితాల్లో ఎంతటి ఆనందాన్ని నింపిందో చెప్పే ప్రయత్నం చేసింది. సన్నబియ్యం లబ్ధిదారులే మా ప్రభుత్వ బ్రాండ్ అంబాసిడర్లు' అంటూ సీఎం రేవంత్ ట్వీట్ చేశారు. అంతేకాకుండా లక్ష్మి చేసిన పనికి నెటిజన్లు కూడా ఆమెను అభినందిస్తున్నారు.

## అంబేడ్కర్‌కు ఘనంగా నివాళి

భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రముఖులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి నముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దళిత సంఘాలు, పలువురు నేతలు అంబేద్కర్‌కు నివాళి అర్పించారు.

## అవగాహన పెంచుకోండి

భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు, తాగు నీటి సరఫరా అంశాల్లో నిర్లక్ష్యం సహించబోమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఎక్కడా లోపాలు జరగకుండా చర్యలు తీసుకోండి.. భూ భారతి చట్టంపై కలెక్టర్లకు పూర్తి అవగాహన ఉండాలని అన్నారు.. జిల్లాలోని ప్రతీ మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులకు కలెక్టర్లు హాజరు కావాల్సిందే.. చట్టంపై ప్రజలకు సరళంగా వివరించాలి. తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోండని అధికారులను ఆదేశించారు.

# దొరలకు,భూస్వాములకు అనుకూలంగా ధరణి

- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్14 (ప్రజాక్షేత్రం):** గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతులకు ప్రయోజనకరంగా లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దొరలకు, భూస్వాములకు అనుకూలంగా ధరణి పోర్టల్‌ను రూపొందించారని విమర్శించారు. 'భూ భారతి' పోర్టల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రైతులకు కంటి మీద నిద్రలేకుండా చేసే చట్టం చేసిందని ఆరోపించారు. ధరణి ఆరాచకాల ఫలితం అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించింది. ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు ఉపయోగపడే పోర్టల్ తెచ్చాం. ప్రజలు ఆమోదించని చట్టం కాబట్టే.. ధరణిని పక్కన పడేశాం. కలెక్టర్ దగ్గర ఉన్న అధికారాలను వికేంద్రీకరణ చేశాం. వివిధ రాష్ట్రాల్లోని భూచట్టాలన్నింటినీ అధ్యయనం చేసి.. ఉత్తమ చట్టం రూపొందించాం. హరీశ్‌రావు వంటి నేతల సూచనలు కూడా స్వీకరించాం. ముసాయిదాను మేధావులు, రైతుల ముందు పెట్టామని పొంగులేటి తెలిపారు. దొరల కోసం నాడు కేసీఆర్ ధరణి తెచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ధరణితో సామాన్యులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని చెప్పారు. ఆనాటి దొరలు తెచ్చిన చట్టం వారి స్వార్థం కోసం తెచ్చారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక ధరణిని బంగాళాఖాతంలో వేస్తామన్నం..వేశామన్నారు. ధరణితో కంటిమీద కుణుకులేకుండా చేశారన్నారు. కేసీఆర్ పేరుకు ధరణి చట్టం తెచ్చారు కానీ రూల్స్ లేవన్నారు. దొరకు తెల్లవారుజామున ఏ ఆలోచన వస్తే అదే రూల్ అని సెటైర్ వేశారు. వీఆర్వో, వీఆర్ ఏలు చెప్పినట్టు వినలేదని కేసీఆర్ అందరినీ తొలగించారు. భూభారతి చట్టంతో అధికారులు అహర్నిశలు కష్టపడ్డారు. కలెక్టర్ల దగ్గరున్న కొన్ని పవర్స్‌ను కింది అధికారులకు ఇచ్చాం. పలు రాష్ట్రాల్లో ఉన్న భూచట్టాలను అధ్యయనం చేసి..చట్టాన్ని రూపొందించాం. 2020 చట్టం చేయకుముందు రైతులు సంతోషంగా ఉన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉన్న రైతుల కోసం కష్టపడ్డాం. నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్ గా అమలు చేస్తున్నాం. ఏప్రిల్ 17 నుంచి రెవెన్యూ అధికారులే మీ గ్రామాలకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారు. మే మొదటి వారంలో ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా చేస్తాం.



# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

మొదటి పేజీ తరువాయి

కొనసాగించనున్నారు. ఈ వర్గీకరణ సామాజిక న్యాయానికి, సమతా స్థాపనకు దోహదపడుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన పోరాటానికి నేడు చట్టబద్ధత లభించింది. ఇది బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగడంలో ముఖ్యమైన అడుగని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో పేదలకు మెరుగైన అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే, ప్రభుత్వం చేపట్టిన పలు ప్రజాహిత పథకాలపై ఆయన వివరించారు. యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రైతులు, రైతు కూలీలకు ఎకరాకు రూ.12 వేలు ఆర్థిక భరోసాగా అందిస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించామని, భూమిపై హక్కుల కోసం భూభారతి పథకానికి శ్రీకారం చుట్టామని వివరించారు. ఈ నిర్ణయాలు తెలంగాణలోని ఎస్సీ వర్గాలకు సామాజిక, ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రగతిపథంలో ముందడుగు వేయడం అని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిగ్ అండ్‌ప్లాట్‌ఫామ్ వర్కర్స్‌కు రక్షణ

- ముసాదయిదా బిల్లు రూపకల్పనకు సిఎం ఆదేశం

**హైదరాబాద్,ఏప్రిల్14 (ప్రజాక్షేత్రం):** గిగ్ అండ్‌ప్లాట్‌ఫామ్ వర్కర్స్'కు మేడే సందర్భంగా ప్రభుత్వం శుభవార్త అందించబోతోంది. వారి రక్షణకు చర్యలకు ఉపక్రమించింది. ఈ మేరకు బిల్లు ముసాయిదా సిద్ధం చేయాలని కార్మిక శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. గిగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించేలా బిల్లు రూపొందించాలన్నారు. గిగ్ వర్కర్ల భద్రతపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. వారికి బీమా, ఇతర హక్కులు కల్పించేలా బిల్లు ఉండాలన్నారు. బిల్లు ముసాయిదాను ఆన్‌లైన్‌లో పెట్టాలని.. ప్రజల అభిప్రాయాన్ని సేకరించాలని సీఎం ఆదేశించారు. సూచనలను తీసుకొని, వాటిని పరిశీలించి తుది ముసాయిదాను రూపొందించాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. గిగ్‌వర్కర్ల చట్టంలో కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలన్నారు. కంపెనీలు, అగ్రిగేటర్లను సమన్వయం చేసేలా కొత్త చట్టం ఉండాలని చెప్పారు. ఈ నెల 25 నాటికి బిల్లు తుది ముసాయిదాను సిద్ధం చేయాలన్నారు. మే డే రోజున చట్టం అమల్లోకి తెచ్చేలా ఏర్పాట్లు చేయాలని కార్మిక శాఖ ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు.

# పర్యావరణ విధ్వంసంలో కాంగ్రెస్ బిజీ

మొదటి పేజీ తరువాయి

జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండిపడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసిందని ఆగ్రహించారు. వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారం పొందేందుకు రాజ్యాంగాన్ని ఓ ఆయుధంగా కాంగ్రెస్ మార్చిందని ధ్వజమెత్తారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు. ఎవరికీ మంచి చేయరాదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని అన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నా యన్నారు. కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని దుయ్యబట్టారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు. పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేడ్కర్

మొదటి పేజీ తరువాయి

ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీఆర్.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు అంబేద్కర్ ఆలోచనలే కారణమన్నారు. ప్రజాస్వామ్యంలో మంద బలంతో అవతలివారి గొంతు నొక్కేయడం ఉండకూడదని అందరితో కొట్లాడి కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు ఉన్న రాష్ట్రం అనుమతి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చారన్నారు. మనం ఇప్పుడు తెలంగాణలో మాట్లాడుతున్నామంటే దానికి కారకుడు ఒకేఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదన్నారు. అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమని, దళిత బిడ్డ కాబట్టి దళిత జాతికి మాత్రమే నాయకుడు అన్నట్టుగా కొందరు ఆయనను తక్కువ చేసే ప్రయత్నం చేస్తారు. స్వాతంత్యం కోసం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, వారితో పాటు కొట్లాడిన వేలాది లక్షలాది మంది ఎలాగైతే కీలకపాత్ర పోషించారో, స్వాతంత్ర్యానంతరం ఆధునిక భారతావనికి అంబేద్కర్ పునాది వేసిన అద్భుతమైన నాయకుడు అంబేద్కర్. దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు చిన్న చిన్న రాష్ట్రాలు ఉండేవి. ఎన్ని భాషలు, మతాలు, కులాలు, ఉపకులాలు, సంస్కృతులు ఉండేవి. నలుగురు కలిసిఉండటం కష్టం. ఇన్ని వైవిధ్యాలున్న ఈ దేశాన్ని శాశ్వతంగా సుదీర్ఘ కాలం కలిసిఉండాలంటే ఏం చేయాలని అంబేద్కర్, డాక్టర్ ఫజల్ అలీ వంటి మేధావులు ఆలోచించి భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆలోచన చేశారు. ఆ సమయంలోనే ఒక రాష్ట్రంలో ఒక భాష ఉండాలనేది మంచి ఆలోచనే, కానీ కచ్చితంగా ఒక భాషకు ఒక రాష్ట్రం ఉండాలనడం తప్పు. ఒక భాషకు నాలుగైదు రాష్ట్రాలు ఉండొచ్చు. పరిపాలనా సౌలభ్యం చిన్న రాష్ట్రాలు ఉంటే తప్పులేదని ఆలోచన చేసిన నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. నాడు అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలనే మనం పాటిస్తున్నాం. 78 ఏండ్ల తర్వాత కూడా రాజ్యాంగమే మనలను కాపాడుతున్నది. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అన్నారు. అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం బోధించు, సమీకరించు, పోరాడు అనే తత్వాన్ని అర్థం చేసుకుని, ఆచరణలో పెట్టిందే కేసీఆర్. పార్టీ పెట్టిన మొదటి రోజు నుంచి లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ, వారికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను బోధిస్తూ, వివరిస్తూ, తెలంగాణకు అన్యాయం జరిగితే పోరాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యంగం ఆధారంగా రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్. అలా సాధించుకున్న రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్యక్రమాలు అమలుచేశారు. బిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వంలో వేలాది మంది పిల్లలను అమెరికా పంపించాం, లక్షలాది పిల్లలను పటిష్ఠమైన పునాదివేశాం. 1022 పాఠశాలలు పెట్టి, ఒక్కో విద్యార్థిపై నెలకు రూ.10 వేలు, సంవత్సరానికి లక్షా 25 వేలు ఖర్చుపెట్టి ప్రపంచంతో పోటీ పడేలా తయారుచేసి అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్. గురుకులాలు మాత్రమే కాదు, పదేండ్ల కాలంలో 7 వేల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు ఇచ్చి విదేశి విద్య అభ్యసించడానికి తెలంగాణ నుంచి పంపించాం. రాజకీయాల్లో అప్పుడుఅప్పుడు ఓడుతాం.. గెలుస్తాం. అవన్నీ ఒక విషయం కాదు. కానీ కేసీఆర్ లాంటి సాహసి, స్వాప్నికుడు, దమ్మున్న నాయుడు మాత్రమే దళితబంధులాంటి కార్యక్రమాన్ని ఆలోచన చేయగలుగుతాడు. రాజకీయాలు ఆలోచించి లాభనష్టాలు బేరీజు వేసుకుని ఇస్తే సీట్లు వస్తయా, ఇయ్యకపోతే సీట్లు వస్తయా అని ఆలోచించేటోనికి అర్థంకూడా కాదు. ఎందుకంటే ఒక రైతుబంధు పెట్టాలన్నా ఖలేజా ఉండాలి. దళితబంధు పెట్టాలన్నా, పేదవాడికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పాలన్నా దమ్ముండాలి. ఆ దమ్మున్న నాయకుడే కేసీఆరే. వెయ్యి మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే మొదలైతది. ఆ వెయ్యి మైళ్ల ప్రయాణానికి భారతదేశ స్వాతంత్ర్యానంతరం మొదటిసారి ఒక స్వాప్నికుడిలా ఆలోచించి దళితులు ధనికులు ఎందుకు కావొద్దని ఆలోచించిన నాయకుడు కేసీఆర్. దళితబంధు పథకంతో లక్షలాది మంది జీవితాలను మార్చలేకపోవచ్చు. కేసీఆర్ లాంటి నాయకుడి చేతిలో అపరిమితమైన వనరులు ఉంటే చాలా చేస్తుండే. కానీ పరిమితమైన వనరులతో ఉన్నంతలో ఏడాదికి ఇన్ని వేలమందికి అని దళితబంధు పథకం తెచ్చినం. దానికి విపరీత అర్థాలు తీసి కొందరు చిల్లరగాళ్లు రాజకీయ లబ్ధి పొందొచ్చు. కానీ దళితబంధులాంటి పథకం ప్రవేశపెట్టినందుకు కేసీఆర్ సైనికుడిగా గర్వపడుతున్నా. వారికి సెల్యూట్ చేస్తున్నా. అంబేద్కర్ పేరువాడుకుని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని అడగాలి. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ పేరుతో దళితులకు రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో చెప్పించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డిని అడుగుతున్నా రెండు బడ్జెట్లు పెట్టినవ్. ఇంకెప్పుడిస్తవ్ అంబేద్కర్ అభయ హస్తం. రూ.12 లక్షలు కాదుకదా రూ.12 కూడా ఇవ్వడని అందరికీ అర్థమైపోయింది. డబుల్ బెడ్‌రూమ్ పథకం కింద ఎస్సీ ఎస్టీలకు రూ.6 లక్ష ఇస్తానని చెప్పిండు. బాబాసాహెబ్ జయంతి సందర్భంగా నీ రూ.6 లక్షల మాట ఏమైందని అడుగుతున్నా. ఖర్గే ఎక్కడున్నడు, రాహుల్ గాంధీ ఎక్కడున్నడు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో మీరు చెప్పిన కథలన్నీ ఏమైనయ్. ఎస్సీ, ఎస్టీలకు 28 శాతం ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వాటా కలిపిస్తామని చెప్పారు.. ఇకెందుకు చేయలేదు రేవంత్ రెడ్డి?. అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పిన హామీ ఏమైంది?. ఎస్సీ, ఎస్టీలకు విద్యాజ్యోతిల పథకం కింద 10వ తరగతి పాస్ అయితే రూ.10 వేలు, ఇంటర్ పాస్ అయితే రూ.15 వేలు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ.25 వేలు, పీజీ చేస్తే లక్ష, పీహెచ్డీలు చేస్తే రూ.5 లక్షలు ఇస్తామన్నారు.. ఏమైందని నేడు అడుగుతున్నా. రేవంత్ రెడ్డి దళిత సమాజానికి, ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మోదీ ప్రభుత్వం పేదల వ్యతిరేక ప్రభుత్వం. పేదలకు రూ.2000 పెన్షన్ ఇస్తే, రుణమాఫీ చేస్తే, ఉచిత కరెంట్ ఇస్తే మోడీకి నచ్చదు కానీ రూ.16.50 లక్షల కోట్లు పెద్ద పెద్ద కార్పొరేట్లకు మాఫీ చేస్తే మోదీకి నచ్చుతుంది. తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీ తుఫాన్ వేగంతో అధికారంలోకి వస్తుందని కేటీఆర్ అన్నారు.

# గచ్చిబౌలి భూముల్లో చెట్లను నరకలేదు

మొదటి పేజీ తరువాయి

ఉన్న ఇష్యూపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడారని నిలదీశారు. కంచ గచ్చిబౌలిలో అసలు అటవీ భూమి లేదన్నారు. కంచ గచ్చిబౌలి భూములపై బీజేపీ నేతలు తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని.. వాస్తవాలను మేం కోర్టు ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలను బద్నాం చేయకండని హితవు పలికారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ మహేష్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. హెచ్‌సియూలో ప్రధాని మోడీ ప్రారంభించిన 5 బిల్డింగులకు అనుమతులు లేవని.. మున్సిపల్, అటవీ, పర్యావరణ పర్మిషన్లు లేకుండానే లేకుండా భవనాలు నిర్మించారని అన్నారు. అలాగే.. మోడీ ఎన్నికల ర్యాలీల కోసం బీజేపీ లక్షల చెట్లను నరికేసిందని ఆరోపించారు. ఐదేండ్లలో 1.09 లక్షల చెట్లు తొలగించామని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వమే చెప్పిందని గుర్తు చేశారు. అంబానీ, అదానీల కోసం బీజేపీ వేల చెట్లను నరికేందన్నారు. చెట్లను నరకడం బీజేపీ సంస్కృతి అని.. చెట్లను నాటడం కాంగ్రెస్ ప్రభుత్వ విధానమన్నారు. ప్రధాని మోడీ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని.. ఆయన గతం మర్చిపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. అంతకుముందు హర్యానాలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. అడవులపై బుల్డోజర్లను నడిపించడంలో తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ బిజీగా ఉందంటూ కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాము పర్యావరణాన్ని కాపాడుతుంటే వాళ్లు నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారని ఆరోపించారు. గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# మద్యం కుంభకోణంలో సిట్ దర్యాప్తు ముమ్మరం

మొదటి పేజీ తరువాయి

చేస్తోంది. హైదరాబాద్‌లోని మూడు ప్రాంతాల్లో సిట్ అధికారులు తనిఖీలు చేపట్టారు. కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఇప్పటివరకు మూడుసార్లు నోటీసులు ఇచ్చినా ఆయన బేఖాతరు చేశారు. విచారణకు రాకుండా పరారయ్యారు. మద్యం కేసులో విచారణకు హాజరుకావాలంటూ మార్చి 28, 29వ తేదీల్లో వరుసగా రెండుసార్లు సిట్ నోటీసులిచ్చినా ఆయన పట్టించుకోలేదు. ఈ కేసులో తనకు ఏ ప్రాతిపదికన నోటీసులిచ్చారో చెప్పాలంటూ .. సిట్ నోటీసుల్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. వాటిలో తాము జోక్యం చేసుకోబోమని కోర్టు స్పష్టం చేసింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు విచారణకు హాజరయ్యేందుకు రాజ్ కసిరెడ్డికి తగినంత సమయమిస్తూ ఏప్రిల్ 9న విచారణకు రావాలంటూ ఏప్రిల్ 5న సిట్ అధికారులు మూడోసారి నోటీసులిచ్చారు. ఈసారి కూడా ఆయన విచారణకు రాలేదు. ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసేసి పరారైపోయారు.

# కారులో ఊపిరాడక ఇద్దరు చిన్నారులు

- ఆడుకుంటూ కార్ లోనే ఉడిపోయిన చిన్నారులు
- దామరగిద్దలో ఘటన

**చేవెళ్ల ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):** జిల్లాలోని దామరగిద్దలో విషాదం చోటు చేసుకుంది. కారులో ఊపిరి ఆడక ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. తనయ శ్రీ, అభినయ శ్రీ ఆడుకుంటూ ఇంటి ముందు పార్క్ చేసిన కారులోకి వెళ్లారు. వీరు కారులోకి వెళ్లిన వెంటనే డోర్ లాక్ అవడంతో ఊపిరాడక అల్లాడిపోయారు. ఆ తరువాత కొద్దిసేపటికే ప్రాణాలు కోల్పోయారు చిన్నారులు. తనయ శ్రీ, అభినయ శ్రీ అనే ఇద్దరు చిన్నారులు తల్లిదండ్రులతో కలిసి అమ్మమ్మ ఇంటికి వచ్చారు. పెద్ద వాళ్లంతా ఇంట్లో ఉండగా చిన్నారులు ఆడుకుంటూ బయటకు వచ్చారు. తాము కారులో ఆడుకుంటామని పెద్దవాళ్లకు చెప్పారు చిన్నారులు. ఇందుకు వాళ్లు ఓకే చెప్పారు కూడా. దీంతో ఇంటి ఎదురుగా ఉన్న కారులోకి వెళ్లి ఆటల్లో మునిగిపోయారు. కానీ చిన్నారులు కారులోకి వెళ్లిన వెంటనే కారు డోర్ లాక్ అయ్యింది. కొద్దిసేపు ఆడిన చిన్నారులు కారు మొత్తం లాక్ పడిపోవడంతో ఊపరి ఆడక అవస్థలు పడ్డారు. కార్ డోర్ తీసేందుకు ప్రయత్నించినప్పటికీ అది రాలేదు. పెద్దవాళ్లను పిలిచేందుకు ఎంత ప్రయత్నించినప్పటికీ వీరి మాటలు బయటకు వినిపించలేదు. దీంతో కాసేపు కారులో ఊపిరి అందక ఇబ్బంది పడిన చిన్నారులు ఆ తరువాత ప్రాణాలు విడిచారు. అయితే చిన్నారులు కారులో వెళ్లి ఆడుకుంటున్న విషయాన్ని పెద్దలు మరిచిపోయారు. కాసేపటి చిన్నారులు ఇంకా రాలేదని వారు వెళ్లి కారులో చూడగా అప్పటికే ఇద్దరు చిన్నారులు కూడా కారులో విగతజీవులుగా పడి ఉన్నారు. వెంటనే వారిని హుటాహుటిన చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అప్పటికే ఆ ఇద్దరు చిన్నారులు శ్వాస తీసుకోలేక ప్రాణాలు కోల్పోయారని వైద్యులు నిర్ధారించారు. ఇద్దరు చిన్నారులు ఒకేసారి మరణించడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. విషయం తెలిసిన పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని ఏం జరిగింది అనే దానిపై ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఏది ఏమైనా.. అమ్మమ్మ ఇంటికి వచ్చి ఆడుకుంటూ చిన్నారులు ఇలా కారులో ఊపిరాడక చనిపోవడం ఆ ప్రాంతంలో తీవ్ర విషాదాన్ని నింపింది.



# అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శప్రాయుడు అంబేద్కర్

**ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ**

**శంకర్ పల్లి ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):** అంబేద్కర్ ఆశయ సాధన లో భాగస్వామ్యం కావాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ అన్నారు. సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్134 వ జయంతి ఉత్సావాలు శంకర్ పల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వమంతటి ఖ్యాతిని గడించిన సామాజిక వైతాళికుడు చరిత్ర గతిని, గమనాన్ని మార్చిన తాత్వికుడు అంబేద్కర్ అని అన్నారు. సమసమాజపు స్వాప్నికుడు ఆకాశమంతటి ఆశయ శిఖరమైన 'అంబేద్కరు ఆశయాలు అని అన్నారు ప్రతి గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ వదిలిన ఆత్మగౌరవ హక్కుల రాజ్యాధికార రథాన్ని ముందుకు నడుపాలని కోరారు. అసమానతలు లేని నూతన సమ సమాజ నిర్మాణం దిశగా అణగారినవర్గాలు అందరూ ఏకమై పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు హరిష్ ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, ఎంఎస్ఎఫ్ శంకర్ పల్లి మండల అధ్యక్షులు మనోజ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు





## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**మునుగోడు,ఏప్రిల్ 14 (ప్రజాక్షేత్రం):** మునుగోడు మండలం లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ పందుల నరసింహ,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం,ఈద శరత్ బాబు, మేకల శ్రీనివాస్ రెడ్డి,బోయ లింగస్వామి,జంగిలి సాంబయ్య,సురిగి రవి,దోటి కరుణాకర్,బండారు శ్రీనివాస్, పందుల సురేష్,ముప్పవరం ప్రవీణ్ కుమార్,మేడి చంద్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలులో పకడ్బందీ చర్యలు తీసుకుంటాం..!

**వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే**

**సుల్తానాబాద్, ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):** వరి ధాన్యం కొనుగోలులో పకడ్బందీ చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ మరియు సుగ్లాంపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సి.హెచ్ విజయ రమణారావు స్థానిక నాయకులు, రైతులతో కలసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్,అబ్బాయి గౌడ్, చిలుక సతీష్, సాయిరి మహేందర్, బిరుదు కృష్ణ మరియు మార్కెట్ డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసం పథకం గడువు పొడిగింపును యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి

**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం**

**జమ్మికుంట,ఏప్రిల్ 14 (ప్రజాక్షేత్రం):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ప్రజా పాలన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతి యువకుల ఉపాధి కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం బ్యాంకు లోన్స్ గడవు ఈనెల 14 నుండి 24 వరకు పొడిగింపును నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలో నడవాలని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు.సోమవారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రజా పాలన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ మంత్రి వర్గం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న యువతి యువకులను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజీవ్ యువ వికాసం పథకం కోసం తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో 6000 కోట్లను కేటాయించడం జరిగిందని గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 9 సంవత్సరాల పరిపాలన లో యువతి యువకులు ఉన్నత చదువులు చదివినప్పటికీ ఉపాధి అవకాశాలు,ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు నిరుద్యోగ యువతీ యువకుల ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకువచ్చిన ప్రజా పాలన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక,ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు లకు హుజురాబాద్ నియోజకవర్గం నిరుద్యోగ యువతి యువకుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి.

- ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు
- నివాళులర్పించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి
- మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్

**సుల్తానాబాద్ /జూలపల్లి ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):** భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. జూలపల్లి మండలంలోని జూలపల్లి, తేలుకుంట గ్రామాలలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి,రఘువీర్ సింగ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం అహర్నిశలు కష్టపడి, భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జన్మదిన వేడుకలు జరుపుకోవటం సంతోషకరమైన విషయమని, అంబేద్కర్ గారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని తెలియజేస్తూ సభను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారి సీఐ జవ్వాజి సురేష్, ఎస్సై జవ్వాజి శ్రీకాంత్ మరియు నాయకులు మొగురం రమేష్, గొడిసెల రవి, సొల్లు శ్యాం, కత్తెర్ల శ్రీనివాస్, గుర్రం రమేశ్, కాల్వ లక్ష్మన్ కరాటే, బొట్ల రామస్వామి, కొంపెల్లి స్వామి, ప్రభుత్వ న్యాయవాది చావనపెల్లి రమేశ్, దేవ కిషన్, మొగిలి లక్ష్మన్, చొప్పరి శేఖర్, చొప్పరి నర్సింగం, చిగురు రవీందర్ రెడ్డి, నల్లాల స్వామి, తీగల అంజయ్య, మల్లారపు శ్రీకాంత్, మాచర్ల విద్యాకుమార్, బొట్ల వెంకటేశ్, మల్లారపు శ్రీనివాస్, గొట్టం సదాశివ రెడ్డి, జూపాక సతీష్, సంగె వేణుగోపాల్ మరియు అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**నిజామాబాద్,ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):** ఆలూర్ మండల కేంద్రంలో బాబాసాహెబ్ డా"బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం నీలి జెండాను ఎగరవేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ తన జీవిత కాలం చేసిన పోరాటం మరువలేనిది.అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచిపోయింది.రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిని అన్నారు.ఈ కార్యక్రమంలో మాల, మాదిగ,గోసంగి,మోచి సంఘం సభ్యులు నాయకులు యువత మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# "భూ భారతి" పోర్టల్ ఆవిష్కరణ కార్యక్రమం

**నిజామాబాద్,ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్ర భూముల డిజిటలైజేషన్‌లో మరో కీలక ముందడుగుగా, "భూ భారతి" పేరుతో రూపొందించిన డిజిటల్ పోర్టల్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఆలూర్ రైతు వేదికలో ప్రత్యక్ష ప్రసారంలో రైతులు ఎంతో ఆసక్తిగా వీక్షించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి (ఏఓ) రాంబాబు మాట్లాడుతూ – "భూ పరిపాలన వ్యవస్థలో పారదర్శకత కల్పించడం, సేవలను వేగవంతంగా అందించడం లక్ష్యంగా రూపొందించిన ఈ 'భూ భారతి' పోర్టల్ ద్వారా భూమి యజమానులు తమ భూములకు సంబంధించిన పూర్తి సమాచారం,పటాలు, డాక్యుమెంట్లు సులభంగా పొందగలుగుతారు"అని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో రైతులు ముక్కెర విజయ్, చేపూర్ రాజేశ్వర్,ముత్యం రెడ్డి, వైస్ మల్లారెడ్డి, ప్రమోద్, నిలగిరి శ్రీను,మహేష్, నారాయణ,ఏఈఓ వసుధం, రమ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు

- రక్తదానం కార్యక్రమం ఏర్పాటు
- మండల ఉపాధ్యక్షులు రాసపల్లి సాగర్

**జమ్మికుంట,ఏప్రిల్ 14 (ప్రజాక్షేత్రం):** జమ్మికుంట పట్టణంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్పందన బ్లడ్ బ్యాంకులో కాంగ్రెస్ యువ నాయకుడు పాతకాల ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య,యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మొహమ్మద్ సజ్జాద్, కాంగ్రెస్ ఎస్ టి సెల్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జమ్మికుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ మానుపాటి సూర్య,యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు రాసపల్లి సాగర్ లు ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇలాంటి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా శుభ సూచకం అభినందనీయం అని ఇలాంటి కార్యక్రమాలు అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోయే విధంగా ఉంటాయని రక్తదానం చేయడం వల్ల ప్రాణాలను కాపాడిన వారు అవుతారని కొనియాడుతూ ప్రపంచం గర్వించదగ్గ నాయకుడు మన దేశంలో పుట్టడం దేశ కీర్తిని ఖ్యాతిని పెంపొందించే విధంగా వారు చేసిన సేవలు అనేకం నేటి యువత ప్రతి ఒక్కరికి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గురించి ఇంకా తెలియాల్సిన చాలా విషయాలు యువత ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరుతూ డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్ 134జయం తిశుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, శ్రీకాంత్,ఓంకార్,వెంకటేష్, సురేష్,శ్యామ్,అక్రమ్, అజయ్,వంశీ,అఖిల్,కిరణ్, రోహిత్, సంతోష్, మహేష్, నవీన్ వీరంతా రక్తదానం చేయడంజరిగిందియూత్ కాంగ్రెస్ హుజరాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శనిగరం తరుణ్ , అంబాల అరుణ్,సలిగంటి సతీష్,రాచపల్లి రజనీ కుమార్,సురేష్ రాచపల్లి వీరు పాల్గొన్నారు.



# భారత భాగ్య విధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**జమ్మికుంట,ఏప్రిల్ 14 (ప్రజాక్షేత్రం ):** జమ్మికుంట మున్సిపాలిటీ కొత్తపల్లి పరిధి 16వ వార్డులో ఎలైట్ ఈగల్స్ యూత్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత భారత భాగ్య విధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని వార్డు ప్రజల సమక్షంలో అంగరంగ వైభవంగా కేక్ కట్ చేసి నిర్వహించడం జరిగింది. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ యూత్ చిన్న సమస్యలకు పతన మార్గం వైపు వెళ్లకుండా లక్ష్య మార్గంలో నడవాలని అధ్యక్షులు పుల్లూరి ప్రశాంత్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మిడిదొడ్డి శంకర్,పల్లపు రవి, రామ్ రాజబాబు,బోడికల మల్లయ్య,శనిగరపు రవి పుల్లూరి సంపత్,కవ్వంపల్లి రాజేందర్,దాసరపు వేణు,కాజా తన్వీర్,మారేపల్లి శివసాయి,బోడికల విజయ్, పుల్లూరి శ్యామ్,పొన్నాల శేఖర్ వార్డ్ పెద్దలు,యువత తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలు యువతకు మార్గదర్శకం కావాలి

- సామాజిక న్యాయానికి అంబేద్కర్ జీవితం ఓ దీపస్తంభం
- శంకర్ పల్లి మాజీ సర్పంచ్ బిసోల్ల శ్రీధర్

**శంకర్ పల్లి ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):** భారత రాజ్యాంగాన్ని రూపొందించి డా. బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి దిక్సూచి లాంటి నాయకుడిగా నిలిచారని శంకర్ పల్లి మాజీ సర్పంచ్ బిసోల్ల శ్రీధర్ అన్నారు. సోమవారం అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని శంకర్‌పల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "డా. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఈ దేశానికి సామాజిక న్యాయానికి ఆదర్శంగా నిలిచింది. ఆయన అందించిన హక్కులు, సమానత్వం, స్వాతంత్ర్యం మన ప్రస్తుత జీవనవిధానానికి ఆధారంగా ఉన్నాయి. కేవలం విగ్రహాలకు పూలమాలలు వేసినంత మాత్రాన ఆయనకు నిజమైన గౌరవం ఇవ్వలేము. ఆయన ఆశయాలను నిత్య జీవితంలో ఆచరించడం ద్వారా మాత్రమే మనం ఆయనకు నిజమైన నివాళులు అర్పించగలమని అన్నారు. సామాజిక సమానత్వం, విద్య, మరియు ఆత్మగౌరవం వంటి విలువల కోసం అంబేద్కర్ చేసిన త్యాగాలు మనం ఎప్పటికీ మర్చిపోలేమని యువత ఆయన జీవిత చరిత్రను అధ్యయనం చేసి, సమాజంలో మార్పు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, యువత, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం..

- రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ కృషి.
- కులాంతర వివాహాలు చేసుకున్న 9 జంటలకు రూ. 22.5 లక్షల రూపాయల చెక్కులు అందజేత
- పెద్దపల్లి ఎమ్మెల్యే సి. హెచ్ విజయరమణ రావు




**సుల్తానాబాద్, ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే సి.హెచ్ విజయ రమణారావు అన్నారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని తెలంగాణ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పెద్దపల్లి ఎమ్మెల్యే సి.హెచ్ విజయ రమణారావు వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత పౌరుల రక్షణ కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కాంగ్రెస్ ముందుంటుందని అన్నారు. ఇందులో భాగంగా రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా రాజ్యాంగ పరిరక్షణకు పాదయాత్రలు చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్లు అమలుకు జీఓ జారీ చేసిన రాష్ట్రం దేశంలోనే తెలంగాణ మొదటిదని చెప్పారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఉన్న కూడలినీ మరింతగా అభివృద్ధి చేసి వాటికి అంబేద్కర్ కూడలిగా నామకరణం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినూపాల ప్రకాష్ రావు మరియు వివిధ సంఘాలకు చెందిన నాయకులు, అధికారులు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ వాదులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నేటితరం యువత అంబేద్కర్ ఆశయాలను అనుసరించాలి: పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ**

నేటి తరం యువత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సూచనలను, ఆశయాలను అనుసరించాలని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సుల్తానాబాద్ మండల కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అంబేద్కర్ మన దేశానికి ఇచ్చిన సేవలు అమూల్యమని అన్నారు. విద్య, హక్కులు, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. పట్టణ అభివృద్ధిపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అధికారులకు తక్షణ స్పందనపై సూచనలు ఇచ్చారు. స్థానిక నేతలు ఎంపీ వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.





# బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం..

**నవాబ్ పేట ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని ఎమ్మార్పీఎస్ నవాబ్ పేట్ మండల ఇన్చార్జి చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ, మండల అధ్యక్షులు దాసరి సుధాకర్ మాదిగలు పిలుపునిచ్చారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నవాబ్ పేట్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను భారత రాజ్యాంగ పితామహుడిగా పిలుస్తారని, ఏప్రిల్ 14న, ఆయన జయంతిని దేశవ్యాప్తంగా జరుపుకుంటారని అన్నారు. దళితుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు అని వారు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శేకర్ మాదిగ, అనిల్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం:మోకిలా ఎస్సై కోటేశ్వరరావు

**శంకర్‌పల్లి ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):** శంకర్ పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామంలో ఉన్న మేధా సర్వో డ్రైవ్ పారిశ్రామిక సంస్థలో మోకిల పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం సైబర్ నేరాలు మరియు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మోకిల ఎస్సై కోటేశ్వరరావు మాట్లాడుతూ, "నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు అత్యంత వేగంగా విస్తరిస్తున్నాయి. బ్యాంక్ అకౌంట్లు, ఆధార్, పాన్ వంటి వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం చేసే మోసగాళ్లకు ఎవ్వరూ బలి కాకూడదు. వాట్సాప్, ఇమెయిల్, సోషల్ మీడియా ద్వారా వచ్చే అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు క్లిక్ చేయరాదు. ఎవరికైనా వ్యక్తిగత వివరాలు, ఓటిపి లు చెప్పకూడదని సూచించారు. ఇలాంటి మోసాలు జరిగినపుడు వెంటనే 1930 నేషనల్ సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని కోరారు. మోసగాళ్ల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్‌కు స్పందించేముందు ఆలోచించాలనీ, అనుమానాస్పదంగా అనిపించిన పక్షంలో వెంటనే పోలీసులను సంప్రదించాలనీ తెలిపారు. బెట్టింగ్, గ్యాంబ్లింగ్ లాంటి అభ్యంతరకర కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మోకిల పోలీస్ సిబ్బంది, మేధా సర్వో డ్రైవ్ సంస్థ యాజమాన్యం మరియు కార్మికులు పాల్గొన్నారు. ఈ తరహా అవగాహన కార్యక్రమాలను భవిష్యత్‌లో మరింత విస్తృతంగా నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని మోకిలా ఎస్సై కోటేశ్వరరావు తెలియజేశారు.



# రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో పయనిద్దాం

**పెద్దూరులో అంబేద్కర్ విగ్రహావిష్కరణలో డా.కంచర్ల, మిలీనియం హీరో ఉపేంద్రబాబు**

**పెద్దూరు,పార్వతీపురం మన్యం,ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):** భారత రాజ్యాంగ నిర్మాత, దళిత బహుజనుల ఆశాజ్యోతి,పీడిత వర్గాల మార్గదర్శి డా.బీఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో పయనిస్తూ ఆయన ఆశయాలకు అనుగుణంగ పనిచేద్దామని ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కంచర్లవర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్(కెడబ్ల్యూజెడబ్ల్యూఏ) జాతీయ అధ్యక్షులు, ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ అధినేత,విశాఖ విద్యాదాత, ప్రముఖ సంఘసేవకులు డా.కంచర్ల అచ్యుతరావు, మిలీనియం హీరో ఉపేంద్రబాబులు పేర్కొన్నారు. సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం పెద్దూరులో నిర్మించిన నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డా.కంచర్ల, హీరో ఉపేంద్ర బాబులు మాట్లాడుతూ,సొంత గ్రామంలో ప్రపంచ మేధావి, స్వేచ్ఛ సమానాత్వం కోసం అహర్నిశలు కృషి చేసిన మహా మనిషి డా.బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి రోజునే ఆయన విగ్రహాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉన్నదన్నారు.ఆయన చిత్రం చూసినా,ఆయన విగ్రహం చూసినా తెలియని శక్తి శరీరంలో ఉద్భవిస్తుందని.. అంతటి మహానుభావుని ఆశయ సాధనకోసం యువత నడుం బిగించాలన్నారు. పోరాడి సాధించాలనే ఆయన సూక్తిని మార్గదర్శకంగా తీసుకొని యువత చదువుల్లో రాణించాలన్నారు. పుట్టిన గ్రామానికి, దేశానికి ఉపయోగపడేవిధంగా తయారు కావాలన్నారు. డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహనిర్మాణంలో తాము భాగస్వాములు కావడం తమ పూర్వజన్మ శుక్రుతంగా భావిస్తున్నామన్నారు. గ్రామాభివృద్ధికి తనవంతు సహాయంగా ఏం కావాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లాలోనే గ్రామాని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చి దిద్దడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. హీరో ఉపేంద్రబాబు మాట్లాడుతూ, డా.బీఆర్ అంబేద్కర్ జీవితం విద్యార్థులకు ఒక విద్యా నిధి అన్నారు. ఆయను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలకు ఎదిగిన వారు ఎందరో ఉన్నారన్నారు. చరిత్రలో నిలిచిపోయిన డా.బీఆర్ అంబేద్కర్ పోరాట పటిమను ప్రతీ ఒక్కరూ పునికి పుచ్చుకోవాలన్నారు. పీడిత ప్రజలు ఎక్కడైతే స్వేచ్ఛగా, స్వాతంత్రంగా తిరుగుతారో ఆనాడే మనం డా.బీఆర్ అంబేద్కర్ కి నిజమైన నివాళి అర్పించినట్టు అని చెప్పారు. తమ పెద్దూరు గ్రామంలో ఆ మహనీయుని రూపం, విగ్రహంగా నిర్మాణం కావడం, ఆ కార్యక్రమానికి తాము రావడం తన జీవితంలో మరువలేని సంఘటన అన్నారు. డా.బీర్.అంబేద్కర్ స్ఫూర్తితోనే ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా అనేక సేవాకార్యక్రమాలు చేస్తున్నామని. వాటిని మరింత విస్తరించనున్నామని అన్నారు. అంతా కలిసి ఉంటే ఆ బలం అన్నింటికంటే శక్తివంతంగా ఉంటుందని.. అలాంటి బలమే డా.బీఆర్ అంబేద్కర్ ఆలోచనలు, సూచనలు, ఆశయాలన్నారు. వాటిని ఆదర్శంగా తీసుకొని ముందుకి సాగాలని కోరారు. గ్రామ సర్పంచ్ ఎల్లం నాయుడు మాట్లాడుతూ, పెద్దూరులో దళితుల ఆశాదీపం డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహం నిర్మాణానికి ముందు వచ్చి, చక్కటి వాతావరణంలో ఆయన జయంతి రోజునే ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. అనంతరం విగ్రహ దాతలు, డా.కంచర్ల అచ్యుతరావు, మిలీనియం హీరో ఉపేంద్రబాబులను ఘనంగా సత్కరించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు శివ, వాల్మీకి, నరేంద్ర,నిర్మల, గ్రామంలోని దళి సంఘాల నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అగ్నిమాపక వారోత్సవాలకు శ్రీకారం – అప్రమత్తతే రక్షణ!

**శంకర్ పల్లి ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):** అగ్నిప్రమాదాల నివారణకు అవగాహన పెంపొందించేందుకు ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని చేవెళ్ల ఫైర్ ఆఫీసర్ ఎన్. రవీందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన 1944లో ముంబైలోని విక్టోరియా డాక్ యార్డులో చోటుచేసుకున్న ఘోర అగ్ని ప్రమాదంలో మరణించిన ఫైర్ సిబ్బందిని స్మరించుకున్నారు. ఆ ప్రమాదంలో 231 మంది ప్రాణాలు కోల్పోయారు. 476 మంది తీవ్రంగా గాయపడ్డారని. విధి నిర్వహణలో 66 మంది అగ్నిమాపక సిబ్బంది ప్రాణ త్యాగం చేసిన దుఃఖకర ఘటనగా ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో వారి సేవలకు నివాళిగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలను భారత ప్రభుత్వం నిర్వహిస్తూ వస్తుందని తెలిపారు. ఈ ఏడాది కూడా వారోత్సవాల సందర్భంగా ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు చరవాణి కార్యక్రమాలు చేపడుతున్నట్టు రవీందర్ రెడ్డి తెలిపారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, హాస్పిటల్స్, పరిశ్రమలు, ఇతర పబ్లిక్ ప్లేస్ లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏసిపి కిషన్ గౌడ్ వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అగ్నిమాపక విభాగం సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి, అప్రమత్తత పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని ఫైర్ ఆఫీసర్ అన్నారు. సాధారణ గ్యాస్ లీకేజీలను నిర్లక్ష్యం చేయడం, ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్లను పట్టించుకోకపోవడం వంటివే అధికంగా ప్రమాదాలకు దారి తీస్తున్నాయని, చిన్న జాగ్రత్తలతో పెద్ద ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా మాక్ డ్రిల్లులు, ఫైర్ సేఫ్టీ డెమో ప్రదర్శనలు ఏర్పాటు చేస్తామని, ప్రజలు ఎమర్జెన్సీ పరిస్థితుల్లో ఎలా స్పందించాలో ప్రత్యక్షంగా చూపించనున్నామని చెప్పారు. పిల్లలు, యువతలో అవగాహన పెంపొందించేందుకు స్థానిక పాఠశాలలు, కళాశాలలలో ఫైర్ సేఫ్టీపై ప్రత్యేక కార్యక్రమాలు, ప్రదర్శనలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమాల ద్వారా భవిష్యత్ తరాలకి రక్షణాత్మక విజ్ఞానం అందించాలన్నదే ముఖ్యలక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల సహకారంతోనే అగ్నిప్రమాదాల నివారణ సాధ్యమవుతుందంటూ, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.



# క్రీడలతోనే యువత బంగారు భవిష్యత్తుకు పునాది

**ఓపెన్ వాలిబాల్ టోర్నీలో జేబిఐటీ కళాశాల విద్యార్థుల విజయకేతనం**

**మొయినాబాద్,ఏప్రిల్ 14 (ప్రజాక్షేత్రం):** మండలంలోని జేబిఐటి కళాశాల విద్యార్థులు ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నీలో విజయం సాధించారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంట్ బీడీఎల్ లో ఘనంగా నిర్వహించారు.శనివారం, ఆదివారం రెండు రోజుల టోర్నమెంట్లో మొత్తం 30 టీములు పాల్గొనగా ఫైనల్ లో జేబీఐటి కాలేజీ మరియు లహరి బీడీఎల్ టీములు హోరా హోరీ గా తలపడగా ఫైనల్ మ్యాచ్లో జేబీఐటి కాలేజ్ గెలుపొందింది.మొదటి బహుమతి రూ.25 వేల నగదు మరియు ట్రోపీ జేబీఐటి కాలేజీ సొంతం చేసుకుంది. రెండవ బహుమతి లహరి బీడీఎల్ టీం రూ.10 వేల నగదు మరియు ట్రోఫీ సొంతం చేసుకుంది మొదటి బహుమతి గెలిచిన జేబీఐటి కాలేజ్ టీం కోచ్ నడికూడ విగ్నేష్ ఎంతో హర్షంవ్యక్తం చేశారు. ఇలాంటి విజయాలు ఇంకా ఎన్నో సాధించుకోవాలి దానికి నా శాయశక్తుల ప్రయత్నం చేసి మన కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు కోచ్ విగ్నేష్ సూచించారు.



# దేశానికి దిశా నిర్దేశం చూపిన మహనీయుడు అంబేద్కర్

**చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భారత్**



**చేవెళ్ల ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):** భారతదేశానికి దిశాని నిర్దేశం చూపిన మహనీయుడు బిఆర్ అంబేద్కర్ అని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి భీమ్ భరత్ అన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలో బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ కొందరికే పరిమితం కాదని అందరివాడు అని తెలిపారు. ఆయన నిర్మాణం చేసిన భారత రాజ్యాంగం బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నత కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం.**

**కొండాపూర్,ఏప్రిల్ 14 (ప్రజాక్షేత్రం):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గ్రామ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి,భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారత రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షులు హెచ్.శేఖర్, ఉపాధ్యాయులు సి.దావల్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలు,దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోదుడన్నారు.ప్రభుత్వ ఫలాలందరికి చెందాలని, సామాజికంగా,ఆర్థికంగా అందరినీ సమానంగా చూడాలని రాజ్యాంగాన్ని రూపొందించడంతో నేటికీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే దేశం నడుస్తోందన్నారు.విద్యార్థి దశ నుంచే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహౌన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని వారు కొనియాడారు.ఈ జయంతి వేడుకలో అంబేద్కర్ సంఘం యువకులు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దంపల్లి గ్రామంలో బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**జమ్మికుంట,ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):** జమ్మికుంట మండల పరిధిలోని పెద్దంపల్లి గ్రామంలో బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం రోజున దొడ్డె లావణ్యసుధాకర్ సౌజన్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ కార్యదర్శి ప్రదీప్ మాట్లాడుతూ బాలవికాస ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలలో భాగంగా బాటసారుల దాహాన్ని తీర్చేందుకు బాల వికాస సంస్థ మహిళలు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇలాంటి కార్యక్రమం మా గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బుసులోచన,కోఆర్డినేటర్ స్వాతి,మామిడి తిరుపతిరెడ్డి, ఎగితే కుమార్. వందలాది మంది మహిళలు పాల్గొన్నారు.

**ఘనంగా అంబేద్కర్ జయంతి**

యావత్ ప్రపంచం గుర్తించిన మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని కేకు కట్ చేశారు.బిసి,ఎస్సీ ఎస్టీ, మైనార్టీలు మరియు మహిళలకు దొరుకుతున్న మర్యాదలు అంబేద్కర్ కృషి ఫలితమేనని సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన అన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కరును చదవాలని ఆమె కోరారు.

## గంగారా మంద గ్రామంలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**మాక్లూర్,ఏప్రిల్ 14 (ప్రజాక్షేత్రం):**

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మాక్లూర్ మండల పరిధిలోని గంగారామంద గ్రామంలో ఎం. ఎస్.పి జిల్లా అధ్యక్షులు దండోరా సరికేల పోశెట్టి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందు చూపుతో చేసిన రాజ్యాంగం వల్ల దేశంలో అభివృద్ధిలో ముందుకెళ్తుందన్నారు. అసమానతలు,వివక్షలకు వ్యతిరేకంగా పోరాడాన్నారు. రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేశారని ప్రశంసించారు. అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.వివిధ పార్టీల నాయకులు,గ్రామపంచాయతీ సెక్రటరీ,గ్రామపంచాయతీ సిబ్బంది,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.




## సిఐటియు ఆధ్వర్యంలో మహనీయుని జయంతి

**నాంపల్లి,ఏప్రిల్ 14 (ప్రజాక్షేత్రం):**మహనీయుడు భారతరత్న డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ జయంతి ఉత్సవాలు సిఐటియు నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంత చెప్పినా తరగనిది అని ఈ దేశం కోసం బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన కృషి ఆయన చేసిన త్యాగం ఎప్పటికీ మానవజాతి ఉన్నంతకాలం కొలవబడే వ్యక్తి ఎవరన్నా ఉన్నారంటే ఆ మహానుభావుడే డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ ని వారన్నారు. ఆయన ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించి అదే విధంగా కార్మిక చట్టాలు మహిళల కోసం ఆయన చేసిన త్యాగం చాలా గొప్పతనం.ఈ సందర్భంగా ఇప్పుడు పాలించే పాలకులు ఆ చట్టాలని రాజ్యాంగాన్ని నష్టం చేసే విధంగా చూస్తున్నారని వాళ్లు మండిపడ్డారు అలా చేస్తే సహించేది లేదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం ప్రకారం హక్కుల కోసం కొట్లాడుతామని కనీస వేతనం కోసం కొట్లాడుతామని కార్మికులు అన్నారు.నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పని గంటలు పెంచాలని కార్మిక చట్టాలను పొడుస్తూ కనీస వేతనం అమలు చేయకుండా నేటికీ చాకిరి చేయించుకుంటూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయాలని చూస్తుందని వారన్నారు ఆ మహనీయుని బాటలో మరిన్ని పోరాటాలకు సిద్ధమవ్వాలని కార్మికులకు వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో (సిఐటియు) జిపి కార్మిక సంఘం మండల అధ్యక్షుడు హరికృష్ణ,ఆశ వర్కర్స్ యూనియన్జిల్లా కమిటీ సభ్యురాలు కొరే లలిత,మండల ఉపాధ్యక్షురాలు ఏదుళ్ళ కవిత,మండల నాయకురాలు ఏదుళ్ళ సునీత,కార్మికులు వెంకటయ్య,గణేష్,ఎల్లయ్య మరియమ్మ,రాములమ్మ, సులోచన,ఈరమ్మ,చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు గడువు పెంచాలి.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):**రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఆయా మండల పరిధిలో గ్రామాల్లోని నిరుపేదలకు, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ వికాస్ పథకం ఈనెల 14 వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం జీవో జారీ చేసింది. కానీ మీసేవ ద్వారా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయినప్పటికీ మీ సేవలో సర్వర్ రాకపోవడంతో నిరుద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్న ఉన్నప్పటికీ, మరో విధంగా సెలవులు యధావిధిగా నాలుగైదు రోజులు రావడంతో కార్యాలయాలు బంద్ అయ్యాయి. కొంతమంది నిరుద్యోగస్తులకు, కుల, ఆదాయ, సర్టిఫికెట్లు కార్యాలయాల బంధు వల్ల సర్టిఫికెట్ రాలేవని దీంతో ఏప్రిల్ 14 వ తారీకు వరకు మీ సేవలో అప్లై చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి పాఠకులకు తెలిసే విషయమే, ప్రస్తుతం మీ సేవలో దరఖాస్తు చేయాలంటే సర్వర్ రాకపోవడం, కొంతమంది నిరుద్యోగస్తులకు కులాదాయ సర్టిఫికెట్లు రానందున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతలపై ముమ్మరమైన చర్యలు చేపట్టి గడువు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లాలోని మారుమూల గ్రామాల నిరుద్యోగ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.




## ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**శాలిగౌరారం,ఏప్రిల్ 14 (ప్రజాక్షేత్రం):**

నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు జమ్ము రమేష్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కారుపాటి అంబేద్కర్,బట్ట శ్రీను,బాకీ వెంకటయ్య,బట్ట చిన్న సైదులు తాటిపాముల పాపారాములు, బోడ విజయ్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు.



# మనువాదం,కుల వివక్ష పై ప్రతిఘటన ఉద్యమాలే అంబేద్కర్ కు మనమిచ్చే ఘనమైన నివాళి

**భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలందరూ ఏకం కావాలి**




**కొండాపూర్,ఏప్రిల్ 14 (ప్రజాక్షేత్రం):**కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) సంగారెడ్డి జిల్లా కమిటీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సంగారెడ్డి లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం అంబేద్కర్ చిత్రపటాలతో మనువాదాన్ని వ్యతిరేకిద్దాం భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అంతరాలు లేని సమాజ నిర్మాణం కోసం బాటలు వేద్దామని ప్ల కార్డ్స్ లతో నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మనిక్ మాట్లాడుతూ మనిషిని మనిషిగా చూడలేని సమాజంలో బతుకుతున్నామని,కులాల మధ్య అంతరాలు సృష్టిస్తూ అగ్రకులాలకు గౌరవ మర్యాదలు ఇస్తూ తక్కువ కులాల వారిని నీచంగా చూస్తున్నారని,ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా మనదేశంలో మాత్రమే కుల పీడన కొనసాగుతుందని, మనువాదాన్ని మళ్లీ ముందుకు పాలకులే తీసుకొస్తున్నారని, మనువాదాన్ని కూకటి వేళ్ళతో సహా తొలగించాల్సిన అవసరం ఉందని,కులం పేరుతో దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారని హత్యలు చేయడానికి వెనకాడటం లేదని,చట్టం ముందు అందరూ సమానమే అని ఉన్నప్పటికీ దళితులపై దాడులు చేస్తున్న వారి పట్ల ప్రభుత్వం అధికారులు పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని,చట్టాలు పటిష్టంగా అమలు చేయడం లేదని ఊరి నడిబొడ్డున ఆ మహనీయుని విగ్రహాలు పెట్టుకోలేని దుస్థితి నెలకొన్నదని అన్నారు. మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలుగన్న కులరహిత సమాజం కోసం పాటుపడదామని ప్రభుత్వ రంగాన్ని కాపాడుకుందాం అని, ఈ దేశానికి దశాదిశా చూపెట్టింది భారత రాజ్యాంగమేనని,రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు ఎక్కడ కులవివక్ష పాటించిన అక్కడ ప్రతిఘటన ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. కులరహిత సమాజం కోసమే ఆయన కలలు కన్నారని ఆయన ఆశయ సాధన కోసం పోరాడుదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య, జిల్లా కార్యదర్శి పి అశోక్,జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్,న్యాయవాది సుభాష్,నాయకులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## దేశానికి దిశా నిర్దేశం చూపిన మహనీయుడు అంబేద్కర్

**చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భారత్**

**చేవెళ్ల ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):**భారతదేశానికి దిశాని నిర్దేశం చూపిన మహనీయుడు బిఆర్ అంబేద్కర్ అని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి భీమ్ భరత్ అన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలో బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ కొందరికే పరిమితం కాదని అందరివాడు అని తెలిపారు. ఆయన నిర్మాణం చేసిన భారత రాజ్యాంగం బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నత కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.



## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం**

**మర్రిగూడెం,ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):**శనివారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మర్రిగూడ మండల పరిధిలోని శివన్న గూడెం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ఆలస్యమైతుందని రైతులు ఇబ్బంది పడుతున్నారని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సెంటర్ కు ఇప్పటివరకు దాదాపు 60 మంది రైతులు నాలుగు రోజుల నుండి వడ్ల రాశులు పోసుకొని పడిగాపులు కాస్తున్నారని,ఇంతవరకు కొనుగోలు చేయడం లేదని ఆయన అన్నారు.గోనే సంచులు ఇంతవరకు రాలేదని ఆయన అన్నారు.ఇంకా ధాన్యం రావాల్సి ఉందని కొనుగోలు చేయడంలో అధికారులు ఆలస్యం చేస్తున్నారని,దీనివలన కాంట వేసే సమయంలో రైతులకు నష్టం జరుగుతుందని, ప్రభుత్వం కొత్త గోనెసంచులు ఇవ్వాలని రైతులు కోరుతున్నారని ఆయన అన్నారు.తడిచిన ధాన్యాన్ని తేమతో సంబంధం లేకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. దీనితో పాటు రైతుకు మద్దతు ధర ఇచ్చి సన్న వడ్లకే కాకుండా దొడ్డు రకం వడ్ల కూడా రూ.500 బోనస్ ఇవ్వాలని, గతంలో బోనస్ జమకాని రైతులకు బోనస్ ఇవ్వాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చినదాన్యం అకాల వర్షాల వలన తడిసి రంగు మారిన ధాన్యానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. అకాల వర్షాలు వచ్చే అవకాశాలు ఉన్నందున రైతుల నుంచి ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి, పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం కింద ఎకరానికి 30వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎండలు బాగా ఉన్నందున అక్కడికి వచ్చే రైతులకు,హమాలీ కార్మికులకు మంచినీళ్లు, మజ్జిగ ప్యాకెట్లు కూర్చోవడానికి టెంట్లు మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం మర్రిగూడ మండల కమిటీ సభ్యులు మైల సత్తయ్య,ఎస్.రామలింగ చారి, ఈరటి వెంకటయ్య,గుండగోని నరసింహ,బొజ్జమ్మ, మద్ది జంగయ్య,మోర యాదయ్య, బల్లెం యాదయ్య, పంగ రాములమ్మ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధరణి స్థానంలో సులభమైన భూ భారతి పోర్టల్

- టిజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి.
- సమస్యల తక్షణ పరిష్కారానికై ప్రత్యేక టోల్ నెంబర్.
- అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రారంభం.

**కొండాపూర్,ఏప్రిల్ 14 (ప్రజాక్షేత్రం):**భూ సమస్యలకు పరిష్కారం చూవడానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చి ప్రజలకు సిఎం రేవంత్రెడ్డి అంకితం చేశారని టిజిఐఐసి చైర్మెన్ నిర్మళరెడ్డి అన్నారు.సోమవారం కొండాపూర్లోని రైతు వేదికలో భూ భారతి చట్టం అమలును ప్రత్యక్ష ప్రసారం ద్వారా టిజిఐఐసి చైర్మెన్ నిర్మళరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ వీక్షించారు.ఈ నందర్భంటా టిజిఐఐసి చైర్మెన్ నిర్మళరెడ్డి మాట్లాడుతూ ధరణి పోర్టల్ కారణంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో భూ సమస్యలతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు.భూ భారతితో రెవెన్యూ సమస్యలు,భూ సమస్యలకు పరిష్కారం లభించేలా చట్టాన్ని పకడ్బందీగా అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు.అనతి కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టాన్నీ తీర్చిదిద్దారన్నారు.రెవెన్యూ రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాలను ఏంపిక చేయగా సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో అమలు చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మెన్ వై.ప్రభు,అగ్రికల్చర్ డివిన్ అధికారి వెంకటలక్ష్మి, తహశీల్దార్ ఆశోక్,ఎఓ గణేశ్, కాంగ్రెస్ నాయకులు నర్సింహ్మారెడ్డి,ప్రశాంత్ గౌడ్, అనిల్ కుమార్,కిషన్ నాయక్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## వరుసకు కుమార్తె అయిన బాలిక పట్ల బాబాయ్ అసభ్య ప్రవర్తన.

**పోలీసుల అదుపులో నుండి నిందితుని పరార్.**

**విశాఖపట్నం,ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):** వరుసకు కుమార్తె అయిన బాలిక పట్ల సొంత బాబాయ్ ఇంట్లోకి చొరబడి ఆమె పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన కంచరపాలెం పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల బాధితుల కథనం మేరకు స్థానిక ధర్మానగర్ లో కృష్ణవేణి, శ్రీనివాసరావు దంపతులు ముగ్గురు కుమార్తెలతో నివాసముంటున్నారు. ఆదివారం ఉదయం తల్లి తండ్రి ఇంట్లో లేని సమయంలో బాబాయ్ సురేష్ ఇంట్లోకి ప్రవేశించాడు.కృష్ణవేణి రెండో కుమార్తె బట్టలు మార్చుకుంటూ ఉండగా సురేష్ ని చూసి బాత్రూంలోకి వెళ్లి దాక్కుంది.అదే సమయంలో అక్కడ ఉన్న కృష్ణవేణి ఇద్దరు కుమార్తెలు అతనిని అడ్డుకోగా,వారితో అసభ్యకరంగా మాట్లాడుతూ తిట్టడం ప్రారంభించాడు.ఆ సమయంలో అక్కడకు చేరుకున్న బాలిక నానమ్మ, తల్లి తండ్రి అతనిని నిలదీయగా వారిపై సురేష్ దాడి చేశాడు.సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకొని అతనిని అదుపులోకి తీసుకున్నారు. కృష్ణవేణి మొదటి కుమార్తె ఇంటర్ చదువు నిమిత్తం కళాశాలకు వెళుతుండగా వెంటపడి సురేష్ వేధిస్తుండడంతో ఆ బాలికను తల్లిదండ్రులు కళాశాల మాన్పించేసినట్టు తెలిసింది. అయితే పోలీసులు విచారిస్తుండగా అదుపులో ఉన్న సురేష్ రాత్రి సుమారు 8 గంటల సమయంలో పోలీస్ స్టేషన్ నుండి పారిపోవడం గమనార్హం.గతంలో అక్కయ్యపాలెంలోని 80 అడుగుల రోడ్డులో జరిగిన ఓ మర్డర్ కేసులో సురేష్ నిందితుడు. మర్డర్ కేసు వాయిదాకు ఈనెల 28న సురేష్,కోర్టు ముందు హాజరు కావలసి ఉంది.మద్యం గంజాయి సేవిస్తూ సురేష్ పై విధంగా నేరాలకు పాల్పడుతూ ఉంటాడని అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు స్థానికులు కోరుతున్నారు.బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కంచరపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.




## అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం
- అంతపేట గ్రామంలో ఇండ్ల స్థలాలు ఇచ్చేంతవరకు సిపిఎం పోరాటం ఆగదు

**గట్టుపల్,ఏప్రిల్ 14 (ప్రజాక్షేత్రం):**అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.సోమవారం గట్టుప్పల మండల పరిధిలోని అంతంపేట గ్రామంలోని రైతు వేదిక వద్ద అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో అంతంపేట గ్రామంలో నిరుపేదలకు ఇండ్ల స్థలాలకు సర్వే నంబర్6/ఉ పట్టాలు ఇచ్చారని,తన భూమి దగ్గరికి లబ్ధిదారులు పోతే అధికారులు అడ్డగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సర్వేనెంబర్ 6/ఉ లో నిరుపేదలు తమ ఇంటి స్థలాలు మాకు కావాలని గుడిసెలు వేసుకోవడానికి ఎర్రజెండాలతో పోరాటాలకు సిద్ధమయ్యారని,నిరుపేదలకు ఇచ్చినటువంటి ఇండ్ల స్థలాలు పేదలకు దక్కేవరకు సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఆనాటి ప్రభుత్వం1998,1999 సంవత్సరంలో 5 ఎకరాల రెండు గుంటల భూమి ప్రభుత్వం కొనుగోలు చేసి, ప్లాట్లు చేశారని,ఆ ప్లాట్లకు ప్లాట్ నెంబర్లు కూడా ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి పేదలను గృహ వసతి కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం గుడిసెలను ఖాళీ చేయించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చి, ఇచ్చిన హామీని నెరవేర్చలేదని ఆయన అన్నారు.ఈ విషయంపై రెండు మూడుసార్లు కలెక్టర్ కు, ఆర్డీవో కు,గట్టుప్పల్ తహసిల్దార్ కు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, ఇప్పటికైనా స్పందించి ఇండ్ల స్థలాల్లో మౌలిక వసతులు కల్పించి ఇంటి నిర్మాణానికి సహకరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, అంతంపేట సిపిఎం నాయకులు తెలుసూరి సైదులు,ఈరటి వెంకటయ్య, మాధగోని కోటమ్మ,తండా సత్తమ్మ,చొప్పరి లక్ష్మమ్మ, సురిగి నర్సమ్మ,మల్లయ్య, దాసరి యాదయ్య,రాజు, కృష్ణయ్య,సురిగి శ్రీరాములు, గట్టుపల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- సేవా అధ్యక్ష కార్యదర్శులు కొనిదెన మురళి,బి లక్ష్మారెడ్డి
- అక్రమ నిర్మాణాలకు అనుమితిచ్చిన మున్సిపల్ అధికారులను సస్పెండ్ చేయాలి
- నాలుగేళ్లుగా ఫిర్యాదులు చేసిన పట్టించుకోని జిల్లా అధికారులు




**ఖమ్మం,ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):**ఖమ్మం అర్బన్ మండల పరిధిలోని వెలుగుమట్ల గ్రామంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కొనుగోలు చేసిన 55 ఎకరాల భూమిలో కొంత భాగాన్ని కొందరు అక్రమ పద్ధతిలో నకిలీ పహాణి సృష్టించి డబుల్ రిజిస్ట్రేషన్ చేసినవారు, చేయించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు 'స్మాల్ ఎంటిటైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్' (సేవా) అధ్యక్ష, కార్యదర్శులు కొనిదెన మురళి,బి. లక్ష్మారెడ్డి లు ఆరోపించారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ... ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామ సర్వేనెంబర్ 138 నుండి 145,159,160 లలో 55 ఎకరాల భూమిని టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ వారు 1987 సంవత్సరంలో అట్టి భూమిని కొనుగోలు చేసి,ప్లాట్లుగా విభజించి ఉద్యోగులకు ఇవ్వడం కోసం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.కాగా వీటిలో కొంత భాగాన్ని కొందరు వ్యక్తులు నకిలీ పహాణిలు సృష్టించి ఖమ్మం జాయింట్ సబ్ రిజిస్టార్ సహకారంతో 201819 సంవత్సరంలో అక్రమ పద్ధతిలో డబుల్ రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు.నిబంధనలకు విరుద్ధంగా డబుల్ రిజిస్ట్రేషన్ చేయడం,దానికి ఖమ్మం కార్పొరేషన్ అధికారులు కూడా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం పిఎంఎల్ఏ 2002 చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై విచారణ చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.'భూ భారతి' చట్టం వచ్చిన నేపథ్యంలో ఇప్పటికైనా జిల్లా అధికారులు విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. 1987లో ఇంటి నిర్మాణం కోసం భూమిని కొనుగోలు చేసుకున్న కొందరు చిరుద్యోగులు నేడు ఆ భూమిలో సొంత ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితిలో ఉన్నారు.పదవీ విరమణపొంది ఆర్థిక,శారీరక ఇబ్బందుల్లో ఉన్నారని,వారి పరిస్థితిని అర్థం చేసుకొని న్యాయం చేయాలని వారు కోరారు.

# ఒకప్పుడు మహారాజుల వద్ద ఉన్న అరుదైన వజ్రం... ఇప్పుడు వేలానికి వచ్చింది!

- అరుదైన 'గోల్కొండ బ్లూ' వజ్రం జెనీవాలో మే 14న వేలం
- 23.24 క్యారెట్ల బరువు
- ధర రూ.300 - రూ.430 కోట్ల మధ్య పలకొచ్చని అంచనా
- గతంలో ఇండోర్, బరోడా మహారాజుల సొంతం
- ప్రఖ్యాత గోల్కొండ గనుల నుంచి లభించిన అపురూప వజ్రం.

**హైదరాబాద్ ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):**భారతదేశపు ఘనమైన రాజరిక చరిత్రకు ప్రతీకగా నిలిచిన అత్యంత అరుదైన 'గోల్కొండ బ్లూ' నీలి వజ్రం మరోసారి అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించనుంది. ఒకప్పుడు ఇండోర్, బరోడా మహారాజుల ఆధీనంలో ఉన్న ఈ అపురూప వజ్రాన్ని మే 14న జెనీవాలో క్రిస్టీస్ సంస్థ నిర్వహించే 'మాగ్నిఫిసెంట్ జ్యువెల్స్' వేలంపాటలో విక్రయానికి ఉంచనున్నారు. 23.24 క్యారెట్ల బరువున్న ఈ అద్భుతమైన వజ్రాన్ని పారిస్‌కు చెందిన ప్రఖ్యాత ఆభరణాల రూపకర్త జేఏఆర్ రూపొందించిన ఆధునిక ఉంగరంలో పొదిగారు. దీని విలువ 35 మిలియన్ల నుంచి 50 మిలియన్ డాలర్ల మధ్య (సుమారు రూ. 300 కోట్ల నుంచి రూ. 430 కోట్లు) ఉండవచ్చని క్రిస్టీస్ అంచనా వేస్తోంది. క్రిస్టీస్ ఇంటర్నేషనల్ హెడ్ ఆఫ్ జ్యువెలరీ, రాహుల్ కడాకియా మాట్లాడుతూ, "ఇంతటి గొప్ప రాజరిక వారసత్వం కలిగిన వజ్రాలు జీవితకాలంలో ఒకసారి మాత్రమే మార్కెట్లోకి వస్తాయి. క్రిస్టీస్ తన 259 ఏళ్ల చరిత్రలో ఆర్చ్‌డ్యూక్ జోసెఫ్, ప్రిన్సీ, విట్టెల్స్‌బాచ్ వంటి ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన కొన్ని వజ్రాలను వేలం వేసే గౌరవాన్ని పొందింది. రాజరిక నేపథ్యం, అసాధారణమైన రంగు, విశిష్టమైన పరిమాణంతో 'ది గోల్కొండ బ్లూ' ప్రపంచంలోని అత్యంత అరుదైన నీలి వజ్రాలలో ఒకటిగా నిలుస్తుంది" అని తెలిపారు. ఈ వజ్రం మూలాలు ప్రస్తుత తెలంగాణ ప్రాంతంలోని ప్రఖ్యాత గోల్కొండ గనులతో ముడిపడి ఉన్నాయి. కోహినూర్, హోప్ డైమండ్ వంటి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అనేక వజ్రాలు ఈ గనుల నుంచే లభించాయి. ఈ వజ్రం భారతీయ రాజవంశీకుల చేతులు మారడం దీని చారిత్రక ప్రాధాన్యతను మరింత పెంచుతోంది. 20వ శతాబ్దపు ఆధునిక భారతీయ పాలకులలో ఒకరైన ఇండోర్ మహారాజా యశ్వంత రావు హోల్కర్II అధీనంలో ఈ వజ్రం ఉండేది. 1923లో ఫ్రెంచ్ జ్యువెలర్ చౌమెట్ రూపొందించిన బ్రేస్‌లెట్‌లో దీనిని పొదిగారు. 1930ల నాటికి, మహారాజా అధికారిక ఆభరణాల తయారీదారు మౌబౌసిన్ దీనిని 'ఇండోర్ పియర్స్' అనే మరో రెండు ప్రఖ్యాత గోల్కొండ వజ్రాలతో కలిపి ఒక అద్భుతమైన నెక్లెస్‌లో భాగంగా తీర్చిదిద్దారు. ఆ తర్వాత 1947లో, ఈ వజ్రం అమెరికాకు చెందిన ప్రఖ్యాత ఆభరణాల వ్యాపారి హ్యారీ విన్‌స్టన్ చేతికి చిక్కింది. ఆయన



దీనిని అంతే పరిమాణంలో ఉన్న మరో తెల్ల వజ్రంతో కలిపి ఒక బ్రూచ్‌గా తయారు చేశారు. అనంతరం బరోడా రాజకుటుంబం వద్దకు చేరి, చివరికి ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లింది. ప్రస్తుతం, జెనీవాలోని ఫోర్ సీజన్స్ హోటల్ డెస్ బెర్గ్యూస్‌లో జరిగే వేలం ద్వారా 'ది గోల్కొండ బ్లూ' తన తదుపరి యజమాని కోసం ఎదురుచూస్తోంది. వేలంలోకి వస్తున్న అతిపెద్ద నీలి వజ్రాలలో ఇది ఒకటి కాగా, ప్రపంచంలోనే అతిపెద్ద నీలి వజ్రంగా 45.52 క్యారెట్ల హోప్ డైమండ్ గుర్తింపు పొందింది. ఇది వాషింగ్టన్ డి.సి.లోని స్మిత్సోనియన్ నేషనల్ మ్యూజియం ఆఫ్ నేచురల్ హిస్టరీలో ఉంది. ఇప్పటివరకు వేలంలో అత్యధిక ధరకు అమ్ముడైన నీలి వజ్రం 14.62 క్యారెట్ల 'ఒపెన్‌హైమర్ బ్లూ'. ఇది మే 2016లో క్రిస్టీస్ జెనీవా వేలంలో 57.5 మిలియన్ డాలర్లకు పైగా ధర పలికింది.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న పత్తిపాడు ఫెలోషిప్ పాస్టర్స్

**ప్రత్తిపాడు,ఏప్రిల్ 14 (ప్రజాక్షేత్రం):**కాకినాడ జిల్లా, ప్రతిపాడు లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళామందిర్ వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతిపాడు ప్రముఖ పాస్టర్స్ రెవరెండ్ ఆర్ షాలేం రాజ్ డాక్టర్ ఇమ్మానియేల్ మాస జాన్ సామ్యూల్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గౌరవించి, అంబేద్కర్ జ్ఞానాన్ని ఆయన దేశం కొరకు నిర్మించిన రాజ్యాంగాన్ని చాటి ,నేటి యువతరం అదే బాటలో కొనసాగాలని ఉపదేశించారు.ఈ కార్యక్రమంలో కళామందిర్ కమిటీ పెద్దలు ప్రెసిడెంట్ మూరా చిన్ని బాబు,వైస్ ప్రెసిడెంట్ దాసరి కృపానందం ఇరుగుల చక్రం,కాకర నాగేశ్వరరావు,బులిపే సూరిబాబు,కడుగుల నాగేంద్ర, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**వలిగొండ ఎస్సై యుగంధర్**

**వలిగొండ,ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):**వలిగొండ మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్థానిక ఎస్సై యుగంధర్ అన్నారు. సోమవారం రోజున డా.బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో కుల సంఘాలు ప్రజా సంఘాలు వివిధ రాజకీయ పార్టీ ఆధ్వర్యంలో, మండల కేంద్రంలోని బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించి, తొర్రూరు చౌరస్తాలోని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో, ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు.నేటి యువత అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని,కుల వివక్షతకు వ్యతిరేకంగా సామాజిక అసమానతలు తొలగిపోయాయని, శాంతియుతమైన నవీన సమాజమును ఆకాక్షించి అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కులమత వర్గలింగ భేదాలు లేకుండా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిర్పంగి స్వామి, దుబ్బ దానయ్య,రాపాలు పవన్ కుమార్,సాయిని యాదగిరి,శీలం స్వామి, పోలేపాక యాదయ్య,ఎల్లంకి మహేష్, తదితరులు పాల్గొన్నారు.






# వేములపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

ఏలూరు జిల్లా,ఏప్రిల్ 14 (ప్రజాక్షేత్రం):లింగపాలెం మండల పరిధిలోని వేములపల్లి లో డా. బి. ఆర్. అంబెడ్కర్ జయంతి సందర్భంగా అంబెడ్కర్ విగ్రహానికి స్థానిక సర్పంచ్ నత్తా నవ్య దీప్తి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.జయంతి సందర్భంగా యువత కు టెన్నిస్ క్రికెట్ బాల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు.

# భారత్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై

**ప్రత్తిపాడు,ఏప్రిల్,14 (ప్రజాక్షేత్రం):**

కాకినాడ జిల్లా, ప్రతిపాడు నియోజకవర్గం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళామందిర్ వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ప్రతిపాడు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం ముఖ్య అతిథిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సెల్యూట్ చేసి గౌరవించి అంబేద్కర్ యొక్క గొప్పతనాన్ని తెలిపారు.నేటి యువతరం అదే బాటలో కొనసాగాలని ఉపదేశించారు.ఈ కార్యక్రమంలో కళామందిర్ కమిటీ పెద్దలు ప్రెసిడెంట్ మూరా చిన్ని బాబు,వైస్ ప్రెసిడెంట్ దాసరి కృపానందం, ఇరుగుల చక్రం,కాకర నాగేశ్వరరావు,బులిపే సూరిబాబు,కడుగుల నాగేంద్ర గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్

**ప్రత్తిపాడు,ఏప్రిల్ 14 (ప్రజాక్షేత్రం):**కాకినాడ జిల్లా,పత్తిపాడు మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అండ్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు.అంబేద్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి నిరుపేదలకు బట్టలు పంపిణీ చేశారు.మురళిరాజు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చేసిన సేవలు సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెంతుకుర్తి సుశీల,అబ్బాయి,జై భీమ్ యూత్ సభ్యులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వలిగొండ మండల కేంద్రంలో టి యు జెఎసి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**వలిగొండ,ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టియు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని,కొంతమంది మతోన్మాదులు రాజ్యాంగం మార్చే కుట్రలు చేస్తున్నారని అలాంటి కుట్రలు ఇక సాగనివ్వమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మంటి రమేష్,వలిగొండ మండల అధ్యక్షుడు గాజుల యాదగిరి,చేర్యాల సుగుణమ్మ,పిట్టల విజయలక్ష్మి ,హేమలత, మంటిలింగయ్య,గంధముల గోపాల్, కాస్కుంట్ల పుష్ప,గంధ మల్ల శ్రీనివాస్,స్వామి,జోగు యాదయ్య,మెకానిక్ మల్లేష్,బీఎస్పీ నాయకులు చుక్క శ్రీకాంత్,గుండు కృష్ణ,చందు తదితరులు పాల్గొన్నారు.




# డఫోడిల్స్ సి.బి.ఎస్.ఈ పాఠశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.

**నర్సంపేట,ఏప్రిల్ 14 (ప్రజాక్షేత్రం):**

అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేడ్కర్ చేసిన కృషిని మరువలేనిదని దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి,దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని డఫోడిల్స్ సి.బి.ఎస్.ఈ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ కొనియాడారు.సోమవారం నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ సి.బి.యస్.ఈ పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరెందర్ ఆధ్వర్యంలో"భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ చింతల నరెందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించారని ప్రశంసించారు.అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు.సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు.ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని దళిత జాతి తలెత్తుకుని గౌరవంగా నిలిచేలా చేసిన డాక్టర్ అంబేద్కర్ ప్రాత:స్మరణీయుడని ఆయన చూపిన బాటలో,చేసిన బాసతో నిరంతరంగా ముందుకు సాగాలని విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలను పాఠశాల దశ నుంచే అర్థం చేసుకొని ఆ దిశగా నడవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్,ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్,ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.




# ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఏలూరు,ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):**ఏలూరు పార్లిమెంట్ సభ్యులు శ్రీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్ అంబేద్కర్గా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి చింతలపూడి నియోజకవర్గం నాయకులు నందిగం సీతారామ తిలక్(బాబీ) పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తకు ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**వలిగొండ,ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):**భువనగిరి జిల్లా,వలిగొండ మండలానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త ఫ్రెండ్స్ స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ ఎఫ్ ఎస్ సి ఏ మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. కాగా సోమవారం కాంగ్రెస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంజిరెడ్డికి కాంగ్రెస్ జెండా కప్పి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంకల కృష్ణయ్య, మరియు బత్తిని సహదేవ్, పబ్బు సురేందర్,కాసుల వెంకటేశం,లక్ష్మీ నర్సు,కీర్తి రమేష్,చిలుకూరి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ "యం.లత" కు ఉగాది పురస్కారం

**సుప్రీంకోర్టు 48,వ మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ**

**విశాఖపట్నం,ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):**తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం (ఆంధ్రప్రదేశ్) ప్రతి సంవత్సరం ప్రఖ్యాతి గాంచిన "ఉగాది పురస్కారాలను" విభిన్న విభాగాలలో అత్యుత్తమ ప్రతిభకనబరిచిన జర్నలిస్టులకు ప్రదానం చేస్తోంది.202425 సంవత్సరానికి గాను ఈ అవార్డుల జాబితాను సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు తాజాగా ప్రకటించారు.ఈ ఏడాది ఈ గౌరవానికి అర్హులైన పలువురు జర్నలిస్టుల పేర్లు ప్రకటించగా,జర్నలిజం విభాగంలో విశాఖపట్నం నకు చెందిన సీనియర్ జర్నలిస్టు ఆంధ్ర వాయిస్ స్టాఫ్ రిపోర్టర్,సీనియర్ జర్నలిస్ట్ యం.లత ఈ అవార్డు అందుకున్నారు.విజయవాడ తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో స్థిరవారం తెలుగు జర్నలిస్ట్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం లో భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 48వ మాజీ న్యాయమూర్తి ఎన్వి రమణ,ముఖ్య అతిథిగా,ప్రముఖ సినీ నిర్మాత,ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచర్ల అచ్యుతరావు విశిష్ట అతిధిగా హాజరై యం.లత కు ఉగాది పురస్కారం రూ.5 వేల నగదు రివార్డుతో పాటు రూ.20 లక్షల ప్రమాద భీమా సదుపాయం, ప్రశంసాపత్రం అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం డాక్టర్ జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ అప్పట్లో తాను పాత్రికేయ రంగంలో పనిచేసిన అనుభవాలు జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు.విలువలతో కూడిన పాత్రికేయులకు సమాజంలో ఎప్పుడు గౌరవం ఉంటుందన్నారు.పాత్రికేయ రంగంపై ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరము ఉందన్నారు.రెండు తెలుగు రాష్ట్రాలలో విలువలతో కూడిన ఉత్తమ పాత్రికేయులను ఉగాది పురస్కారాలతో సత్కరించిన తెలుగు జర్నలిస్టుల సంఘం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.లత జర్నలిజం పట్ల చూపిన అసాధారణ నిబద్ధత,పాత్రికేయునిగా చేసిన సమర్పిత సేవలు, వృత్తి ధర్మాన్ని నిలబెట్టే విధంగా చూపిన దృఢత్వమ్ ఆమెను ఈ అవార్డుకు అర్హురాలి గా నిలిపాయి. సామాజిక స్పృహతో కూడిన కథనాలు, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించే విశేష కృషి ఎప్పుడూ ఆమెకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయి.ఈ ప్రత్యేకతలే ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లత ను వరించడానికి కారణమయ్యాయి.ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి ఎంపికైన ప్రతిభావంతులందరికీ ఈ ఉత్సవ వేదికపై పురస్కారాలు అందించటం జరిగింది.జర్నలిజంలో నిబద్ధతకు,సమర్పణకు ఇది ఒక గొప్ప గుర్తింపుగా నిలిచింది.ఈ సందర్భంగా యం.లత మాట్లాడుతూ అతిరథ మహారథుల చేతుల మీదుగా అవార్డు స్వీకరించడం అదృష్టం గా భావిస్తున్నానన్నారు,నిర్వాహకులు రంగనాయకులకి,ఇతర అతిరథులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు ఏఏబీఎస్ టీఏ దర్బార్ జంపని వ్యవస్థాపకుడు అత నిజాం బాబా,ఈదా స్పందన ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ శ్యామూల్ రెడ్డి, అఖండ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు విన్నకోట సురేశ్,ఏపీఆర్డీ ఆర్గనైజేషన్ స్టేట్ కోఆర్డినేటర్ శిల్ప ప్రియాంక,జర్నలిస్టుల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు పాత్రికేయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యం.లత ను పలు జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు,జర్నలిస్ట్ లు మరియు కుటుంబ సభ్యులు మిత్రులు అభినందనలు తెలిపారు.



# అమెరికాకు షాకిచ్చిన చైనా..!

- మురిరిన వాణిజ్య యుద్ధం
- అరుదైన ఖనిజాల ఎగుమతి నిలిపివేత
- తలపట్టుకుంటున్న ట్రంప్!




**నేషనల్ బ్యూరో (ప్రజాక్షేత్రం)::** అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ ప్రారంభించిన సుంకాల యుద్ధం తీవ్ర స్థాయికి చేరింది. ముఖ్యంగా అమెరికా చైనా మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదిరింది. అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను ఎగుమతి చేయడం బీజింగ్ నిలిపివేసింది. దీంతో పశ్చిమ దేశాల్లో ఆయుధాలు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఏరోస్పేస్ తయారీ, సెమీకండక్టర్లు కంపెనీలకు సమస్యలు ఎదురుకానున్నాయి. ఎగుమతులకు సంబంధించిన నిబంధనలను చైనా రూపొందిస్తోంది. అప్పటి వరకు చైనా పోర్టుల నుంచి మాగ్నెట్‌ల ఎగుమతులను నిలిపివేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ నిబంధనలు అమల్లోకి వస్తే కొన్ని కంపెనీలకు శాశ్వతంగా వీటి సరఫరా నిలిచిపోయే అవకాశం ఉంది. అయితే.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదలు పెట్టిన వాణిజ్యయుద్ధానికి ప్రతి స్పందనగానే కీలక విడిభాగాల ఎగుమతులను చైనా ఆపేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న అరుదైన ఖనిజాల్లో దాదాపు 90శాతం చైనా నుంచే వెళుతున్నాయి. ఏప్రిల్ 2 నుంచి బీజింగ్ వీటి ఎగుమతులపై ఆంక్షలు విధించింది. అప్పటికే చైనా ఉత్పత్తులపై 54శాతం టారిఫ్‌లను ట్రంప్ విధించారు. వీటిని కాకుండా పర్మినెంట్ మాగ్నెట్ల, ఇతర ఉత్పత్తులను కూడా నిలిపేశారు. ఈ లోటును భర్తీ చేసుకోవడం అగ్రరాజ్యానికి ఇబ్బందికరంగా మారనుంది. అమెరికాతో వాణిజ్య ఉద్రిక్తతలు మరింత ముదిరితే ఇలాంటి చర్యలు చేపడతామని బీజింగ్ ఎప్పటి నుంచో హెచ్చరిస్తోంది. ఇక.. ప్రస్తుతం చైనా చేపట్టిన చర్యల ప్రభావం కేవలం అమెరికా వరకే పరిమితం కాకుండా.. ఇతర దేశాలపై కూడా పడే అవకాశం ఉంది. కీలక ఖనిజాల మైనింగ్, ప్రాసెసింగ్‌లో చైనా తనకున్న శక్తిని ఆయుధంగా వాడుతోంది. దీంతోపాటు ఎక్స్‌పోర్ట్ లైసెన్స్‌లను పరిమితం చేసే అవకాశాలు కూడా ఉన్నాయి. అమెరికాలోని లాక్‌హీడ్‌మార్టిన్, టెస్లా, యాపిల్ వంటి సంస్థలు చాలా ముడిపదార్థాల కోసం బీజింగ్‌పైనే ఆధారపడుతున్నాయి. అమెరికా ప్రభుత్వం వద్ద రేర్‌ఎర్త్ మినరల్స్ నిల్వలు ఇప్పటికే ఉన్నాయి. కానీ, తమ డిఫెన్స్ కాంట్రాక్టర్లకు సరఫరా చేయడానికి మాత్రం ఇవి సరిపోవు. ఈ పరిస్థితుల్లో చైనా అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాల ఎగుమతి నిలిపివేయడం అమెరికాకు భారీ ఎదురుదెబ్బ అని విశ్లేషకులు చెబుతున్నారు.

## రహదారుల అభివృద్ధికి రూ.10 లక్షల కోట్లు

**నేషనల్ బ్యూరో (ప్రజాక్షేత్రం)** దేశవ్యాప్తంగా రహదారుల అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ఫుల్ ఫోకస్ పెట్టింది. ఇందుకోసం రెండేళ్లలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టాలని నిశ్చయించింది. ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రధానంగా ఈశాన్య భారత్‌లో రోడ్ల విస్తరణపై దృష్టి సారించనున్నట్లు చెప్పారు. అమెరికా రోడ్లకు దీటుగా ఆ ప్రాంతంలో రహదారులను తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు. 'పీటీఐ' వార్తాసంస్థతో ముఖాముఖిలో తాజాగా ఆయన ఈ మేరకు పలు అంశాలపై మాట్లాడారు. ''ప్రపంచంలోని అత్యుత్తమ మౌలిక సదుపాయాలకు సరితూగేలా మన దేశంలో మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని మేం కృషి చేస్తున్నాం. మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, రాజస్థాన్, దిల్లీ సహా అన్ని రాష్ట్రాల్లో ఈ మేరకు పనులు జరుగుతున్నాయి. రూ.3,73,484 కోట్లతో ఈశాన్య రాష్ట్రాల్లో 784 హైవే ప్రాజెక్టులను చేపట్టబోతున్నాం. వాటి పొడవు 21,355 కిలోమీటర్లు'' అని గడ్కరీ వివరించారు. నాగ్‌పుర్‌లో రూ.170 కోట్ల వ్యయంతో ఒక భారీ శీఘ్ర రవాణా పైలట్ ప్రాజెక్టును ప్రారంభించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 135 సీట్ల బస్సు.. కాలుష్యరహిత ఇంధన వనరులతో నడుస్తుందని చెప్పారు. 2014 మార్చి నాటికి దేశవ్యాప్తంగా 91,287 కిలోమీటర్ల మేర ఉన్న జాతీయ రహదారుల నెట్‌వర్క్ పొడవు.. ప్రస్తుతం 1,46,204 కిలోమీటర్లకు పెరిగినట్లు వెల్లడించారు. 202425లో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ 5,614 కిలోమీటర్ల జాతీయ రహదారులను నిర్మించిందని గడ్కరీ తెలిపారు.




## పేదల బతుకులలో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి అంబేద్కర్:గంట్ల

**విశాఖపట్నం,ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):**పేదల బతుకులలో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి,సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు,నేవల్ డాక్ యార్డు( కేటీబీ) అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు,జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అన్నారు. సోమవారం విశాఖ నగరంలోని ఆసీలు మెట్ట వద్ద అంబేద్కర్ 139 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక భూమిక పోషించిన అంబేద్కర్ యావత్ జాతికి ఆదర్శంగా నిలిచారన్నారు.భారత రాజ్యాంగ నిర్మాతగా, ఆర్థికవేత్తగా,రాజకీయవేత్తగా, న్యాయశాస్త్ర కోవిదుడుగా, స్వాతంత్ర్య సమరయోధుడుగా,గొప్ప సంఘ సంస్కర్తగా అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,భారత రాజ్యాంగాన్ని అన్ని వర్గాలకు సమానంగా అందేలా రూపొందించారని,ఆయన నవభారత రాజ్యాంగ నిర్మాణానికి,అంటరానితనం నిర్మూలనకు ఎంతో కృషి చేశారని, స్వాతంత్ర భారతదేశానికి న్యాయ శాఖ మంత్రిగా పని చేశారని తెలిపారు.



## రాజ్యాంగ నిర్మాత కి ఘన నివాళి.

**శేరిలింగంపల్లి ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):**రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి మరువలేనిది అంబేద్కర్ అభిమానులు కొనియాడారు. భారతదేశ ప్రజలకు తాడిత పీడిత వర్గాల ప్రజలకు అంటే ఎస్సీలకు ఎస్టీలకు బీసీలకు ముఖ్యంగా అన్ని వర్గాల మహిళలకు రాజ్యాంగంలో సమాన హక్కులు కల్పించిన సంగతి మన అందరికీ తెలిసిందే ఆయన జీవితాంతం స్వేచ్ఛ కోసం సమానత్వం కోసం అంటరానితనంపై అందరికీ సామాజిక న్యాయం కోసం ముఖ్యంగా ఈ మనువాదుల పుణ్యమా అని ఆనాడు ఆడు అడుగున అవమానాలు పడుతూ అంటరానితనమని కులరక్కసి పెనుభూతమై ఉన్న రోజుల్లో ఆ మహానుభావుడి దయవల్ల ఈరోజు మనమంతా స్వేచ్ఛ సమానత్వంగా కనీసం జీవించగలుగుచున్నాము. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని నగర వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ లోని ఎంఏ నగర్ లో దళిత నేత బి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎంఏ నగర్ లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల స్థానిక నాయకులు హాజరై సంతాపం తెలియజేశారు. బిఆర్ఎస్ మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రాజేష్ గౌడ్, నందు గౌడ్, రోజా, శ్రీధర్ ముదిరాజ్, బిక్షపతి, నరేష్ ,దయానంద్, తిరుపతి, గోపాల్ గౌడ్, నాని, దేవేందర్, డప్పు రాములు, రాంబాబు, చిన్న, సంతు, తదితరులు పాల్గొన్నారు.



## భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు

**మొయినాబాద్,ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):** మండలంలోని యేన్కేపల్లి వార్డు కార్యలయం యెంగని శివ కుమార్ బిఆర్ అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కుమ్మరి రాము మాజీ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలోని ప్రముఖ సామాజిక సంస్కర్తలలో ఒకరి పుట్టినరోజు.ఇది ప్రపంచంలోనే అతిపెద్ద జయంతిగా పరిగణించబడుతుంది.భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయన చేసిన కృషికి దేశవ్యాప్తంగా ప్రజలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను స్మరించుకుంటారు.ఏప్రిల్ 14 న,ప్రజలు ఆయన వారసత్వం మరియు జీవిత అనుభవాలను గుర్తుంచుకుంటారు.32 డిగ్రీలు ఎవరికి లేవు దార్శనిక నాయకుడు,సామాజిక సంస్కర్త మరియు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్,కొలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిష్టాత్మక సంస్థల నుండి 32 డిగ్రీలు పొందారు.డాక్టర్ గా, నిర్మాత వరకు బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశంలోని దళితులు మరియు అణగారిన వర్గాలకు ఆయన పితామహుడు.లక్షలాది మంది అణగారిన వారిని ఆత్మగౌరవం,గౌరవం మరియు బాధ్యతతో కూడిన జీవినా శైలిలో నడిపించారు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటి సభ్యులు,డాక్టర్ మహిపాల్,ఎంగాని సత్తయ్య, కుమ్మరి శ్రీనివాస్,న్యాలటి రాజేష్,ముదిగొండ ప్రభాకర్ యాదవ్,ముదిగొండ సురేష్ యాదవ్,ఈదులకంటి వెంకటేష్,పెండ్యాల వెంకటేష్, కటికే జాంగిర్,న్యాలటి నరేందర్,న్యాలటి విగ్నేష్, చేవెళ్ల అనిల్,యెంగని మల్లేష్, న్యాలటి వెంకటేష్,న్యాలటి రాము,వయెంగని పద్మారావు, డప్పు కరంచంద్,న్యాలటి వెంకటేష్, న్యాలటి విజయ్, కామారెడ్డి అనిల్,అమ్డాపూర్ సునిల్,గంగేరి శివ లింగం, చేవెళ్ల ప్రవీణ్,న్యాలటి రాజేంద్ర ప్రసాద్,న్యాలటి పవన్,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రపంచ దేశాలకు అంబేద్కర్ ఆదర్శం : ఎమ్మెల్యే కాలె యాదయ్య

**చేవెళ్ల, ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):**ప్రపంచ దేశాలకు అంబేద్కర్ ఆదర్శమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం చేవెళ్లలోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులతో కలిసి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళలు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..దేశ ఘనకీర్తిని ప్రపంచ దేశాలకు చాటడమే కాకుండా భారతదేశ రాజ్యావగాన్ని రచించి బడుగు బలహీన వర్గల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు అంబేద్కర్‌రని అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్య పరంగా అభివృద్ధి చెందినప్పుడే అంబేద్కర్ కలలు నేరవేర్చినట్లవుతుందన్నారు. పేదలందరికి సమాత్వం, ఆత్మగౌరవం దక్కాలన్నదే అంబేద్కర్ ఆశయమన్నారు. అంబేద్కర్ ఫలాలు అందరికి దక్కే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మాజీ జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండారి ఆగిరెడ్డి, ఎంపీటీసీ రాములు, గుడిమల్కాపూర్ డైరెక్టర్ పాండు యాదవ్, చేవెళ్ల మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ నర్సిములు, డైరెక్టర్ జనార్ధన్, అంబేద్కర్ సంఘం కమిటీ అధ్యక్షులు ప్రవీణ్, సీపీఐ నాయకులు, సీనియర్ నాయకులు, అంబేద్కర్ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం..

**మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం**

**శంకర్ పల్లి ఏప్రిల్ 14(ప్రజాక్షేత్రం):** రాజ్యాంగం స్ఫూర్తిగా దేశం అడుగులు వేస్తుందని మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం అన్నారు. సోమవారం ఆయన శంకర్ పల్లి మండలంలోని అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కె ఎస్ రత్నం బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతగి రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కంజర్ల ప్రకాశ్, బయాన్న, రాములు గౌడ్, వాసుదేవ కన్న, నర్సింహా, బీర్ల సురేష్, నందు తదితరులు పాల్గొన్నారు.



## పెళ్లి కావట్లేదని మహిళా కానిస్టేబుల్ సూసైడ్



**తెలంగాణ బ్యూరో (ప్రజాక్షేత్రం):** జనగామ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. సంబంధాలు కుదరక పెళ్లి కావట్లేదని మహిళా కానిస్టేబుల్ సూసైడ్ చేసుకుంది. నీలిబండతండాకు చెందిన గగులోత్ నీలకు 2020లో ఏఆర్ కానిస్టేబుల్ ఉద్యోగం రాగా వరంగల్ లో పని చేస్తున్నారు. శనివారం విధులు ముగించుకొని ఇంటికి వచ్చిన ఆమె ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని చనిపోయారు. పెళ్లి కావట్లేదనే మనస్తాపంతో తమ కూతురు సూసైడ్ చేసుకున్నట్లు నీల తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# విక్రమ్ కొడుకుతో అనుపమ పరమేశ్వరన్ డేటింగ్..?

హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్, ఆరంభంతో ఎంతో పద్ధతైన పాత్రలు చేసిం వేసుకోవడానికి కూడా ఇబ్బంది పడేటట్టుగా కనిపించింది. అయితే 'టిల్లు స్కై అనుపమ రూటు మార్చింది. గ్లామర్ రోల్స్ చేస్తూ, అవసరమైతే లిప్ లాక్ సీన్ వర్షన్‌ని చూపిస్తోంది. డ్రాగన్ మూవీతో హిట్టు కొట్టిన అనుపమ, ప్రస్తుతం బిజీగా ఉంది. విక్రమ్ కొడుకు ధ్రువ్‌తో కలిసి 'బిసన్' మూవీ చేస్తున్న అను ప్రేమలో మునిగిపోయిందంటూ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతో మూవీ ప్రమోషన్ కోసం చేసిన జిమ్మిక్కా? లేక నిజంగానే అనుపమ పర రిలేషన్‌లో ఉందా? అనేది తెలియాల్సి ఉంది





# బోయపాటితో చెడిందా ?

హ్యాట్రిక్ ను పూర్తి చేసుకున్న బాలకృష్ణ, బోయపాటి శ్రీను నాలుగో సినిమాకు శ్రీకారం చుట్టారు. వీరి కాంబోలో వస్తున్న 'అఖండ 2' షూటింగ్ శరవేగంగా సాగుతోంది. అయితే వీరి మధ్య విబేదాలు తలెత్తాయని వస్తున్న వార్తల్లో నిజానిజాలేమిటీ ? క్రేజీ కాంబినేషన్ లో సినిమాలు వస్తున్నాయంటే బజ్ భలేగా ఉంటుంది. నటసింహ బాలకృష్ణ డైనమిక్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబో గురించి చెప్పక్కర్లేదు. వారి కాంబోలో నాలుగో సినిమా తెరకెక్కుతోంది ఈ నేపథ్యంలోనే వారి మధ్య విభేదాలు తలెత్తాయని విశేషంగా వినిపిస్తోంది. బాలకృష్ణ ఆ షూటింగ్ లో పాల్గొంటున్నారు. అయితే హీరో బాలయ్యకు, దర్శకుడు బోయపాటికి మధ్య విభేదాలు తలెత్తాయని విశేషంగా వినిపిస్తోంది. రెండు విషయాల్లో బాలయ్య, బోయపాటిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. అందువల్ల దర్శకుడు కూడా అంటీముట్టనట్టు షూటింగ్ జరుపుతున్నారని అంటున్నారు. అయితే ఇందులో వాస్తవం లేదని కొన్ని వర్గాలు చెబుతున్నాయి. ఇక బాలయ్య ఫ్యాన్స్ అయితే ఇవన్నీ గిట్టనివారు క్రియేట్ చేస్తున్న గాసిప్స్ అంటూ కొట్టి పారేస్తున్నారు.

# అలా చేసినందుకు రూ.కోట్లలో నష్టపోయా..

సెల్ఫ్ లవ్, ఆరోగ్యం, ప్రశాంతతకు గత కొంతకాలంగా ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు నటి సమంత. నచ్చిన చిత్రాల్లో యాక్ట్ చేస్తూ తన అభిరుచులకు అనుగుణంగా ఆమె జీవిస్తున్నారు. వ్యక్తిగత సంరక్షణ, మహిళా సాధికారిత వంటి అంశాలను ఉద్దేశించి తరచూ ఇన్‌స్టా వేదికగా సందేశాలు ఇస్తున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. మానసిక ఆరోగ్యం, వాణిజ్య ప్రకటనలు వంటి అంశాలపై ఆమె చర్చించారు. ఇందులో భాగంగా ఇటీవల తాను ఎన్నో బ్రాండ్స్ వదులుకున్నట్లు చెప్పారు. రూ. కోట్లు వస్తున్నప్పటికీ వాటిని పక్కన పెట్టడానికి ఒక బలమైన కారణం ఉందన్నారు.20 ఏళ్ల వయసులో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టా. అప్పట్లో సక్సెస్‌కు నిర్వచనం చాలా విభిన్నంగా ఉండేది. మనం ఎన్ని ప్రాజెక్ట్‌లు చేశాం, ఎన్ని బ్రాండ్స్‌కు ప్రకటనకర్తగా ఉన్నామనే దానిపైనే విజయాన్ని నిర్ణయించేవారు. ఆ సమయంలో ఎన్నో మల్టీనేషనల్ బ్రాండ్స్‌కు నేను బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించా. అది నాకెంతో ఆనందాన్ని ఇచ్చింది. కానీ, ఇప్పుడు ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఉత్పత్తులను ప్రమోట్ చేసేటప్పుడు ఎంతో బాధ్యతగా వ్యవహరించాలని తెలుసుకున్నా. ఒకప్పుడు ఇష్టం వచ్చిన బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా ఉన్నందుకు నేనే క్షమాపణ చెబుతున్నా. కోట్లలో డబ్బు ఇస్తానని వచ్చినప్పటికీ గడిచిన ఏడాదిలోనే సుమారు 15 బ్రాండ్స్ వదులుకున్నా. ఇప్పటికీ నా వద్దకు ఎన్నో ఉత్పత్తులకు సంబంధించిన వాణిజ్య ప్రకటనల ఆఫర్స్





# ఆ పని చేయడం బాగా అలవాటైపోయింది

ఒకే ఒక్క డబ్బింగ్ సినిమా 'ప్రేమలు'తో తెలుగు ఆడియన్స్‌లో కూడా విపరీతమైన ఫాలోయింగ్ తెచ్చుకున్న మమితా బైజు గురించిన కొన్ని ఆసక్తికర విషయాలు. మమితా బైజుకి తండ్రి బైజు కృష్ణన్- డాక్టర్. తల్లి హోమ్ మేకర్. మిథున్ అనే అన్నయ్య ఉన్నాడు. తన పదహారవ ఏట- 'సర్వోపకారి పాలక్కారన్' అనే మలయాళ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. తెలుగులో మమితా డైరెక్ట్ సినిమా ఎప్పుడు చేస్తుందని ఆమె ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. 'ప్రేమలు' సినిమాతో ఇతర భాషల్లో కూడా మంచి క్రేజ్ వచ్చింది. కాని, మలయాళంలో తప్ప మిగిలిన భాషల్లో చేయడానికి ఇష్టపడటం లేదు మమితా. తమిళంలో విజయ్ చిట్టచివరి సినిమా 'జన నాయగన్'లో మమితా బైజు ఓ ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేస్తోంది. ఇంకా చెప్పాలంటే కూతురిలాంటి పాత్ర. ఈ సినిమా 'భగవంత్ కేసరి' రీమేక్ అంటున్నారు. తెలుగులో శ్రీలీల చేసిన పాత్ర తమిళంలో మమితా బైజు చేస్తోంది. మొదటి రోజు షూటింగ్‌లో విజయ్‌ని చూడగానే చాలా థ్రిల్ ఫీలయ్యానంటుంది మమితా. విజయ్ డైరెక్ట్‌గా తన దగ్గరికి వచ్చి హగ్ చేసుకుని, 'ఏమ్మా ఎలా ఉన్నావు' అని పలకరించినప్పుడు, ఎవరెస్ట్ శిఖరం ఎక్కినంత ఆనందం కలిగింది అని చెప్పింది. తన బ్యాగ్‌లో ఎప్పుడూ రంగు రంగుల మట్టి గాజులు , ఓ జత స్పేర్ డ్రెస్, చాక్లెట్లు ఉంటాయని చెప్పింది. రోజూ జిమ్ చేయడం అలవాటు. 'హెలెన్', 'కప్పెలా' మలయాళ సినిమాలతో పాపులర్ అయిన అన్నా బెన్ జిమ్ మేట్. ఇద్దరూ కలిసి వర్కవుట్స్ చేయడం ఫన్నీగా ఉంటుంది. చాలా ఎంజాయ్ చేస్తాను అని చెప్పింది. 'ప్రేమలు' సినిమాకి రూ. 30 లక్షలు ఇచ్చారు. సినిమా సూపర్ హిట్ కావడంతో తన పారితోషికం రూ. 50 లక్షలకు పెంచింది. వేరే లాంగ్వేజెస్‌కి వెళ్తే, ఇంకా పెరుగుతుంది కాని, మలయాళంలో కంఫర్ట్ లెవెల్ ఎక్కువ అంది.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330